


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

మంగళవారం 16 డిసెంబర్ 2025 | 12 పేజీలు

## మహాత్మానగర్

## గ్రామంలో నివసించని ఓటర్లే

# పాలకులను నిర్ణయిస్తున్నారా ?



- గ్రామానికి దూరమైనా ఓటర్లే గ్రామాధికారాన్ని నిర్ణయిస్తున్న పరిస్థితి
- గ్రామంలో ఉండని ఓటర్లతో తేలుతున్న పాలకవర్గం
- స్థానికులు కానీవారి ఓట్లతో నిర్ణయమవుతున్న గ్రామ భవిష్యత్
- అధికారుల నిర్లక్ష్యం....గ్రామానికి శాపం

సూర్య కరీంనగర్ ప్రతినిధి

తిమ్మాపూర్ మండలంలోని మహాత్మనగర్ గ్రామంలో ప్రజాస్వామ్యానికి విరుద్ధమైన వింత పరిస్థితి నెలకొంది. గ్రామంలో శాశ్వతంగా నివసిస్తూ పన్నులు చెల్లిస్తున్న ఓటర్ల కంటే, గ్రామానికి బయట నివసిస్తున్న ఓటర్లు గ్రామ పంచాయతీ అధికార నిర్ణయం వారి చేతుల్లోనే తేలుతున్నది. ఈ పరిస్థితి ఒకవైపు ఆశ్చర్యకరంగా, మరోవైపు తీవ్ర ఆందోళనకరంగా మారింది.



గ్రామంలో నివసించని ఓటర్లను తొలగించాల్సిన బాధ్యత ఉన్నప్పటికీ, ఎన్నికల కమిషన్ చర్యలు లేకపోవడంతో, గ్రామానికి ప్రత్యక్ష సంబంధం లేని వ్యక్తుల ఓట్లే పాలకవర్గం ఎంపికను ప్రభావితం చేస్తున్నాయి. ఫలితంగా గ్రామంలో శాశ్వత నివాసం ఏర్పరచుకొని గ్రామపంచాయతీ పన్నులు చెల్లిస్తున్న స్థానిక ప్రజలకు తమ గ్రామ పాలనను నిర్ణయించే హక్కే లేకుండా పోతున్న పరిస్థితి నెలకొంది. 2లో

## ఎన్నికలే పూర్తికాలే

# ఆత్మీయ సమ్మేళనాలేంటి ?

- కేటీఆర్‌పై ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సెటైర్లు
- ఎన్నికల ఫలితాలపై గోబెల్స్ ప్రచారం అంటూ మండిపాటు
- రెండు విడతల ఎన్నికల్లో కాంగ్రెస్‌దే పైచేయని స్పష్టం 2లో
- హత్యా రాజకీయాలపై కేటీఆర్ మాట్లాడడం సిగ్గుచేటని వ్యాఖ్య

సూర్య రాజన్న సిరిసిల్ల





# సర్పంచులను వేధిస్తే ఊరుకోం..

- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- ప్రతి జిల్లాలో 'లీగల్ సెల్' ఏర్పాటు
- కాంగ్రెస్ బెదిరింపులకు భయపడొద్దు.. న్యాయపరంగా అండగా ఉంటాం
- రెండేళ్లలోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత
- సిరిసిల్లలో నూతన సర్పంచులకు దిశానిర్దేశం చేసిన కేటీఆర్ 2లో

సూర్య రాజన్న సిరిసిల్ల.




# గ్రామంలో నివసించని ఓటర్లే... పాలకులను నిర్ణయిస్తున్నారా ?

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

తిమ్మాపూర్ మండలం పరిధిలోని మహాత్మానగర్ గ్రామపంచాయతీలో ఓటర్ల వ్యవస్థపై తీవ్ర చర్చ సాగుతోంది. గ్రామపంచాయతీ పరిధిలో గతంలో ఎస్సారెస్పి క్వార్టర్స్‌లో నివసించిన కొందరు వ్యక్తులు, ఆ సమయంలో గ్రామంలో నివాసం ఉండగా ఓటరుగా నమోదు చేసుకున్నప్పటికీ, అనంతరం గ్రామాన్ని విడిచి బయట ప్రాంతా లకు వెళ్లిపోయినా వారి ఓట్లను అధికారులు తొలగించ కుండా ఇప్పటికీ కొనసాగిస్తున్నారని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. 15 సంవత్స రాలుగా గ్రామానికి పూర్తిగా బయట నివసిస్తున్నప్పటికీ, వారి ఓట్లను తొలగించకపోవడంతో పాటు ఎన్నికల సమయంలో వాటిని వినియోగిస్తూ గ్రామ పాలనపై ప్రభావం చూపుతున్నారని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో నివసించని ఈ ఓటర్లు తమ ఓటును ఉపయోగించడమే కాకుండా, గ్రామానికి సంబంధించిన కీలక నిర్ణయాలు, పాలకవర్గం ఎంపికలో కూడా సూచనలు చేస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. గ్రామపంచాయతీ పరిధిలో ఇలాంటి ఓట్లు దాదాపు 300 వరకు ఉన్నాయని స్థానికుల అంచనా. వీటి కారణంగా గ్రామంలో నివసించే ప్రజల అభిప్రాయాలు పక్కన పడిపోతున్నాయని, నిజమైన స్థానికుల స్వరం బలహీన పడుతోందని గ్రామస్తులు వాపోతున్నారు.గ్రామ అభివృద్ధి, మౌలిక సదుపాయాలపై ప్రత్యక్షంగా ప్రభావం పడుతున్నప్పటికీ, గ్రామానికి సంబంధం లేని ఓటర్లే పాలకులను నిర్ణయించే పరిస్థితి ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని వారు అంటున్నారు. ఈ వ్యవహారంపై ఎన్నికల అధికారులు, సంబంధిత శాఖలు సమగ్రంగా పరిశీలించి, నివాసం లేని ఓట్లను తొలగించే చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.మహాత్మానగర్ గ్రామపంచాయతీ భవిష్యత్తు గ్రామంలో నివసించే ప్రజల చేతుల్లోనే ఉండాలని, అప్పుడే నిజమైన గ్రామాభివృద్ధి సాధ్యమవుతుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. రాబోయే ఎంపీటీసీ జడ్పీటిసి ఎన్నికల్లో స్థానికేతరుల ఓట్లను తొలగించాలని గ్రామస్తులు కోరుతున్నారు.




# ఉమ్మడి జిల్లా క్రికెట్ జట్టుకు ఎంపిక

**సూర్య కరీంనగర్**



హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ లో అండర్ -14 క్రికెట్ పోటీలు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా కరీంనగర్ డిస్ట్రిక్ట్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అల్గునూర్లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా జట్టు ఎంపిక పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో అల్గునూర్‌కు చెందిన బుర్ర మణిజ్యోతిక్ గౌడ్ సత్తా చాటి ఉమ్మడి కరీంనగర్ జిల్లా జట్టుకు ఎంపికయ్యడు. ఈ సందర్భంగా బుర్ర మణిజ్యోతిక్ గౌడ్‌ను అల్గునూర్ వాసులు, కోచ్ తదితరులు అభినందించారు.

# ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి వైఖరిని నిరసిస్తూ ఆందోళన

**సూర్య, వీణవంక**

వీణవంక మండలంలోని నర్సింగాపూర్ గ్రామంలో సర్పంచ్ ఎన్నికల సందర్భంగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేసే అభ్యర్థి కుమారుడితో పాటు వ్యక్తి గతంగా తనపై నిరాధారణ ఆరోపణలు చేసిన ఎమ్మెల్యే పై చర్యలు తీసుకోవాలంటూ మాజీ సర్పంచ్ తిరుపతి రెడ్డి రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేశారు. వీణవంక మండలం నర్సింగాపూర్ గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా కౌశిక్ రెడ్డి తిరుపతి రెడ్డికి ఇల్లు కట్టించానని, తన ద్వారా లబ్ధి పొంది తనను మోసం చేశాడంటూ ఆరోపణలు చేయడం సరైనది కాదని, రాజకీయం చేసేందుకే మాపై ఆరోపణలు చేస్తున్నారంటూ తిరుపతి రెడ్డి కుటుంబ సభ్యులు మీడియా ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పై తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. స్థానిక ఎస్ఐ ఆవుల తిరుపతి సంఘటనా స్థలానికి చేరుకొని పూర్తి ఆధారాలు సేకరించిన అనంతరం విచారణ చేసి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# సర్పంచులను వేధిస్తే ఊరుకోం..

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

రాష్ట్రంలో కొత్తగా ఎన్నికైన సర్పంచులను ఇబ్బంది పెట్టాలని చూస్తే సహించేది లేదని, వారి రక్షణ కోసం ప్రతి జిల్లాలో బిఆర్ఎస్ పార్టీ తరఫున ప్రత్యేక న్యాయ విభాగాన్ని ఏర్పాటు చేస్తున్నామని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రకటించారు. ఆదివారం సిరిసిల్లలోని తెలంగాణ భవన్‌లో రాజన్న సిరిసిల్ల జిల్లా నుండి గెలుపొందిన నూతన సర్పంచుల సన్మాన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా గెలిచిన అభ్యర్థులను అభినందిస్తూ, వారికి భవిష్యత్ కార్యాచరణపై దిశానిర్దేశం చేశారు.

**- ప్రతి జిల్లాలో సర్పంచుల కోసం లీగల్ సెల్ ఏర్పాటు**

సర్పంచ్ ఎన్నికల్లో గెలిచిన బిఆర్ఎస్ మద్దతుదారులు కాంగ్రెస్ పార్టీ బెదిరింపులకు భయపడవద్దని కేటీఆర్ భరోసా ఇచ్చారు. "మిమ్మల్ని సస్పెండ్ చేస్తాం, ఇబ్బంది పెడతాం అని ఎవరైనా అధికారులు గానీ, పాలకపక్ష నేతలు గానీ బెదిరిస్తే ఒక్క క్షణం కూడా ఆలోచించకండి. వెంటనే పార్టీని సంప్రదించండి. మీ కోసం ప్రతి జిల్లాలో లీగల్ సెల్ ఏర్పాటు చేస్తున్నాం. అరగంటలో పార్టీ యంత్రాంగం మీకు అండగా నిలుస్తుంది, కోర్టు ద్వారా మన హక్కుల కోసం కొట్లాడుదాం" అని కేటీఆర్ స్పష్టం చేశారు. రాజ్యాంగబద్ధంగా గ్రామాలకు రావాల్సిన ఫైనాన్స్ కమిషన్ నిధులను ఎవరూ ఆపలేరని, ఆ నిధులు సాధించుకునే బాధ్యత తాము తీసుకుంటామని హామీ ఇచ్చారు.

**- కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత**

కేవలం రెండేళ్ల పాలనలోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చిందని కేటీఆర్ విమర్శించారు. రైతుబంధు, రుణమాఫీ, పెన్షన్లు, మహిళలకు తులం బంగారం వంటి హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని మండిపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో 40 నుండి 70 శాతం స్థానాల్లో బిఆర్ఎస్ మద్దతుదారులు



గెలవడమే ఇందుకు నిదర్శనమని అన్నారు. సూర్యాపేట జిల్లాలో మల్లయ్య యాదవ్ హత్య, తిప్పర్తిలో కిడ్నాప్ వంటి ఘటనలను ప్రస్తావిస్తూ, కాంగ్రెస్ పాలనలో ప్రజాస్వామ్యం ఖూనీ అవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి పంచాయతీ ఎన్నికల్లో ప్రచారం చేసిన ప్రజల వ్యతిరేకత నుంచి కాంగ్రెస్ని కాపాడలేకపోయారని కేటీఆర్ అన్నారు. మంత్రులు ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీ నాయకుల అరాచకాలకు బెదరకుండా భయపడకుండా ప్రజలు మా పార్టీ నేతలు నిలబడ్డారని%ొ%అందుకే అత్యధిక స్థానాల్లో ప్రతిపక్షంలో ఉన్న మా పార్టీని గెలిపించారని కేటీఆర్ అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పట్ల నెలకొన్న తీవ్రమైన అసంతృప్తికి వ్యతిరేకతకు పంచాయతీరాజ్ ఎన్నికల ఫలితాలు నిదర్శనం అన్నారు. సర్పంచులు కేవలం పదవులను అలంకారప్రాయంగా కాకుండా, గ్రామ అభివృద్ధికి సాధనంగా వాడుకోవాలని కేటీఆర్ సూచించారు.

**- గెలిచిన సర్పంచులకు త్వరలో శిక్షణా తరగతులు**

స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ పూర్తయిన వెంటనే, గెలిచిన సర్పంచులు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీలకు పంచాయతీరాజ్ చట్టం, విధులు, హక్కులపై అవగాహన కల్పించేందుకు నిపుణులతో ప్రత్యేక వర్క్‌షాప్ నిర్వహిస్తామని కేటీఆర్ వెల్లడించారు. మిగిలిన విడత ఎన్నికల్లోనూ పార్టీ శ్రేణులు కష్టపడి గులాబీ జెండా ఎగురవేయాలని పిలుపునిచ్చారు.

# ఎన్నికలే పూర్తికాలే - ఆత్మీయ సమ్మేళనాలేంటి?


**సూర్య రాజన్న సిరిసిల్ల.**

గ్రామపంచాయతీ ఎన్నికల ప్రక్రియ ఇంకా పూర్తి కాకుండానే నూతనంగా ఎన్నికైన సర్పంచులకు ఆత్మీయ సమ్మేళనాలు ఏంటని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై సెటైర్లు వేశారు.సోమవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో జిల్లా అధ్య క్షులు సంగీతం శ్రీనివాస్ తో కలిసి ఆది శ్రీనివాస్ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేటీఆర్ గ్రామపం చాయతీ ఎన్నికల ఫలితాలపై అంకెల గారడీ చేస్తూ గోబెల్స్ ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులదే సర్పంచ్ ఎన్నికల్లో పై చేయి అంటూ అన్ని పత్రికలు వార్తలు రాస్తుండగా, కేటీఆర్ మాత్రం బిఆర్ఎస్ అభ్యర్థులు గెలిచారని మాట్లాడడం సిగ్గుచేటు అన్నారు. మొదటి రెండు విడతల్లో పోయిన పరువును కాపాడుకోవడానికే కేటీఆర్ సర్పంచులకు ఆత్మీయ సమ్మేళనం అంటూ నాటకాలు ఆడుతున్నారని విమర్శించారు. మూడో విడత ఎన్నికల్లో తన నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని కేటీఆర్ ఓటర్లను ప్రాధేయపడాలని సూచించారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ఓటర్లు విజ్ఞులు అన్న ఆది శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన నచ్చి ఓటర్లు కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులను సర్పంచులుగా గెలిపించారని వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా రెండు విడతల్లో నాలుగు వేలకు పైగా సర్పంచ్ స్థానాలను కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు గెలుచుకుంటే, కేవలం రెండు వేల స్థానాలను మాత్రమే బిఆర్ఎస్ అభ్యర్థులు గెలుచుకు న్నారన్న విషయాన్ని ఆయన వెల్లడించారు. హత్య రాజకీయాలపై కేటీఆర్ మాట్లాడడం హాస్యాస్పదమన్న ఆది శ్రీనివాస్, వేములవాడ మార్కెట్ కమిటీ చైర్మన్ పై బిఆర్ఎస్ గుండాలు హత్యాయత్నం చేస్తే ఏం సమాధానం చెబుతావని ప్రశ్నించారు. బిఆర్ఎస్ పార్టీలో ఎవరు ఉండరని,ముందు పార్టీ నుంచి వెళ్లిపోయిన సొంత చెల్లె కవిత ప్రశ్నలకు సమాధానం చెప్పాలని హితువు పలికారు. ఈ సమావేశంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం నరసయ్య, ఆకునూరి బాలరాజ్, వైద్య శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# సమ్మక్క-సారలమ్మ జాతర ప్రారంభం

## - శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో భక్తుల రద్దీ

**సూర్య, వేములవాడ:**



వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో సమ్మక్క-సారలమ్మ జాతర ప్రారంభం కావడంతో భక్తుల రద్దీ నెలకొంది. భక్తులు ఆలయానికి రాగానే ముందుగా స్వామివారికి కోడె మొక్కులు చెల్లించుకొని, అనంతరం అభిషేకాలు, అన్నపూజ, చండీ హోమం, నిత్య కళ్యాణం, భక్తుల సౌకర్యార్థం ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు సమర్థవంతంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.వారి వెంట ఏఈఓ శ్రావణ్ కుమార్ పర్యవేక్షకులు శ్రీనివాస్ శర్మ పరిశీలకులు ఎడ్ల శివ సాయికుమార్, ఎస్పీఎఫ్ సిబ్బంది, ఆలయ ఉద్యోగులు ఉన్నారు.

# ఎన్నికల నియమావళి పకడ్బందీగా అమలు

**- రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి.గీతె**

**- జిల్లాలో 98 కేసులలో 1525 లీటర్ల అక్రమ మద్యం సిజ్**

**సూర్య రాజన్న సిరిసిల్ల**

గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి కఠినంగా అమలు చేస్తున్నట్లు రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే తెలిపారు.ఎన్నికల నియమావళి అమలులోకి వచ్చిన రోజు నుండి ఇప్పటి వరకు జిల్లాలో ఎన్నికల నియమావళి ఉల్లంఘనలపై 11 కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. అక్రమ మద్యం విక్రయం,రవాణాపై నిఘా పెట్టి ఆకస్మిక దాడులు నిర్వహించి 98 కేసుల్లో 1525 లీటర్ల అక్రమ మద్యంతో పాటు 23,28,500 రూపాయల నగదును సీజ్ చేయడం జరిగిందన్నారు. ఎన్నికల సందర్భంగా శాంతి భద్రతలకు విఘాతం



కలిగించే అవకాశం ఉన్నవారు,గత ఎన్నికల్లో నేరాలకు పాల్పడిన వారిని గుర్తించి మొత్తం 224 కేసుల్లో 782 మందిని బైండోవర్ చేసినట్లు తెలిపారు.ఎన్నికల కమిషన్ ఆదేశించిన ఎన్నికల ప్రవర్తన నియమావళిని ప్రజలు తప్పనిసరిగా పాటించాలని, పోలీసులకు పూర్తి సహకారం అందిస్తూ స్వేచ్ఛాయుత, శాంతియుత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎస్పీ కోరారు.

## గెలుపొందిన సర్పంచ్‌లను సన్మానించిన కేకే మహేందర్ రెడ్డి

**సూర్య తంగళ్లపల్లి**




తంగళ్ళపల్లి మండలంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులు తంగళ్ళపల్లి మోర లక్ష్మీరాజం, మండేపల్లి గద గోని సాగర్, సారంపెల్లి గుగ్గిళ్ళ లావణ్య నరసయ్య, టెక్స్టైల్ పార్క్ గడ్డం రచన మధుకర్,ఇందిరానగర్ చిట్యాల దేవేంద్ర వెంకన్న, తాడూర్ రెడ్డి మల్ల సంజీవ్, సర్పంచులుగా గెలవగా వారిని మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి సన్మానించారు. ఈ సందర్భంగా కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ తంగళ్ళపల్లి మండల ప్రజలు కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనను ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పరిపాలనకు ప్రజలు అండగా నిలబడ్డారని, సిరిసిల్ల జిల్లా టిఆర్ఎస్ పార్టీకి కంచుకోట అని విర్రవీగారో ఆ కంచుకోటను ఈరోజు కాంగ్రెస్ బద్దలు కొట్టిందని అన్నారు, తంగళ్ళపల్లి మండలంలో మేజర్ గ్రామపంచాయతీలను కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలుచుకున్నారని, కొన్ని సర్పంచ్ స్థానాలు ఇద్దరు కాంగ్రెస్ అభ్యర్థులు ఉండడం వల్ల గెలవలేకపోయిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జే ప్రవీణ్ కుమార్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నేరెళ్ల నర్సింగ్గం గౌడ్, సత్తు శ్రీనివాస్ రెడ్డి,మునిగల రాజు,బొడ్డు పరశురాములు, గుగ్గిల భరత్ గౌడ్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## నూతన ఎన్నికైన ముదిరాజు సర్పంచులకు ఘన సన్మానం

**సూర్య కోనరావుపేట**

స్థానిక ఎన్నికల్లో గెలుపొందిన ముదిరాజ్ సర్పంచ్,వార్డు సభ్యులను మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు కీసరి శ్రీనివాస్ సోమవారం ఘనంగా సన్మానించారు.సర్పంచ్‌గా కోనరావుపేట మండల కేంద్రంలో కాశీరామ్, శివంగలపల్లెలో అంబటి చైతన్య-శేఖర్,కొండాపూర్‌లో వంకాయల గౌతమి-ప్రశాంత్, మల్కపేటలో బోయిని దేవరాజు,పల్లి మక్త జిన్నా అనూష-అనిల్, ఉపసర్పంచ్‌లుగా మానుక సత్యం, జెట్టి హన్మండ్లు, చీకటి మధు, చింతల పరశురాములు ఎన్నికల్లో విజయం సాధించారు. ఈ సందర్భంగా ముదిరాజు సంఘం అధ్యక్షుడు కిసరి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రస్తుతానికి ముదిరాజులు రాజకీయంగా ఒక మెట్టు ఎక్కినట్లే అని,రాజకీయంగా, ఆర్థికంగా వెనుకబడిన వారిలో ముందున్న సామాజిక వర్గం ముదిరాజ్ అని, కానీ నేడు స్థానిక ఎన్నికల్లో భాగంగా మండలంలోనే భారీగా సర్పంచ్,వార్డు స్థానాలు ముదిరాజ్ నాయకులు కైవసం చేసుకోవడం రాజకీయంగా ఒక మెట్టు ఎక్కడమే అని ఇది చాలా గొప్ప విషయం అని అన్నారు.అలాగే రానున్న ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో కూడా తమదైన శైలిలో అడుగులు వేసి భారీ స్థానాలు కైవసం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల ముదిరాజ్ సంఘం ఉపాధ్యక్షులు కొలకని నాగరాజు,ప్రధాన కార్యదర్శి దుండిగల కిషన్,క్యాషియర్ జెట్టి లక్ష్మణ్, మత్స్య పారిశ్రామిక శాఖ జిల్లా ఉపాధ్యక్షులు శేఖర్,గండి నరేష్,అన్నబోయిని సురేష్,వివిధ గ్రామాల ముదిరాజ్ సంఘాల అధ్యక్షులు, మహిళలు పాల్గొన్నారు.



## సిఐటియు మహాసభను విజయవంతం చేద్దాం

**- జిల్లా కార్యదర్శి కోడం రమణ**

**సూర్య సిరిసిల్ల టౌన్**




కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్‌లను వ్యతిరేకిస్తూ రాబోయే రోజుల్లో కార్మిక వర్గ పోరాటానికి సిద్ధం కావాలంటూ డిసెంబర్ 15 సోమవారం రోజున ప్రతి సిఐటియు నాయకులు, కార్యకర్తలు వారి ఇంటిపై,కార్యాలయాల వద్ద సిఐటియు జెండాలను ఎగురవేయాలనే సిఐటియు అఖిలభారత,రాష్ట్ర కమిటీల పిలుపు మేరకు సోమవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని అమృతలాల్ శుక్లా కార్మిక భవన్ వద్ద సిఐటియు సీనియర్ నాయకులు తన్నీరు లక్షిరాజం చేతుల మీదుగా జెండా ఎగరవేశారు.అనంతరం కోడం రమణ మాట్లాడుతూ కార్మిక వర్గ హక్కులకై, సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతున్న కార్మిక వారధి సిఐటియు అఖిలభారత 18వ మహాసభ లు ఈనెల 31 నుంచి జనవరి 4 వరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విశాఖపట్నంలో నిర్వహించడం జరుగుతుందని ఇట్టి మహాసభలు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఇందులో భాగంగా సిఐటియు జిల్లా కార్యాలయం,జిల్లా వ్యాప్తంగా సిఐటియు జెండా ఆవిష్కరణ కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు.కార్మిక చట్టాల హక్కుల రక్షణ కోసం సిఐటియు అఖిలభారత మహాసభలలో ఉద్యమ పోరాట కార్యాచరణ రూపొందించడం జరుగుతుందని ఇట్టి పోరాటాలకు జిల్లాలోని అన్ని రంగాల కార్మికులు సన్నద్ధం కావాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు సూరం పద్మ,అన్నల్దాస్ గణేష్,దాసరి రూప,బెజుగం సురేష్,జిందం కమలాకర్,సుల్తాన్ నర్సయ్య,గడ్డం రాజశేఖర్, బింగి సంపత్,సూరం వీరేశం తదితరులు పాల్గొన్నారు.

## ఏఐసిసి అధ్యక్షుడిని కలిసిన సంగీతం

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

అఖిల భారత కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గేను రాజన్న సిరిసిల్ల జిల్లా డిసిసి అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ ఢిల్లీలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఆదివారం ఓట్ చోర్,గద్దె చోడ్ నినాదంతో దేశ రాజధాని ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. నిరసన కార్యక్రమానికి తెలంగాణ నుంచి ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డితో పాటు టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మంత్రులు, ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ల చైర్మన్లు, కాంగ్రెస్ పార్టీ వివిధ జిల్లాల అధ్యక్షులు, సీనియర్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమానంతరం ఎఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గేను రాజన్న సిరిసిల్ల జిల్లా డిసిసి అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ కలిసి చేనేత అల్లికతో తయారుచేసిన ఖర్గే చిత్రపటాన్ని అందించారు. ఈ సందర్భంగా పార్టీ పటిష్టతకు కృషి చేయాలని ఖర్గే కోరినట్లు డిసిసి అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ తెలిపారు. తెలంగాణలో ప్రజాపాలనను క్షేత్రస్థాయిలో ప్రచారం చేయాలని సూచించినట్లు వెల్లడించారు.



## అటవీ ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- చిరుత సంచారంతో భయందోళనలో స్థానికులు**

**- నర్మాల, గోరంటాలలో అవగాహన కల్పించిన సిరిసిల్ల ఫారెస్ట్ రేంజ్ అధికారి శ్రీహరి ప్రసాద్**

**సూర్య గంభీరావుపేట**





అటవీ ప్రాంత ప్రజలు రైతులు అప్రమత్తంగా ఉండాలని సిరిసిల్ల ఫారెస్ట్ రేంజ్ అధికారి శ్రీహరి ప్రసాద్ అన్నారు. ఇటీవల కామారెడ్డి జిల్లా దోమకొండ మండలం అంబర్ పేట గ్రామంలో చిరుత పులి దాడిలో లేగ దూడలు మృతి చెందడంతో జిల్లా సరిహద్దు ఆటవి గ్రామాలైన గంభీరావుపేట మండలం గోరంటల, నర్మాల గ్రామాలలో ఫారెస్ట్ అధికారులు ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అటవీ ప్రాంతం దగ్గర గల ప్రజలు రైతులు అప్రమత్తంగా ఉండాలని, రాత్రి వేళల్లో రైతులు ఒంటరిగా వెళ్లకూడదని,పశువులను అటవీ ప్రాంతానికి దూరంగా ఉంచాలని అన్నారు. గతంలో అటవీ సరిహద్దు ప్రాంతాలైన గోరంటాల నాగంపేట ముస్తఫానగర్ గ్రామాలలో పశువులపై చిరుత దాడి చేసిందని దీంతో పశువులు మృతి చెందాయని, చిరుత పులి ఆనవాళ్లు కనిపించిన వెంటనే అటవీశాఖ సిబ్బందికి తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అటవీ క్షేత్రాధికారిని ఎస్.అంజలి, బీట్ అధికారి రమేష్, బేస్ క్యాంపు సిబ్బంది లింగం రాజు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ హయాంలోనే అభివృద్ధి

**- కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలి**

**- టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి కటకం మృత్యుంజయం, డిసిసి అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్**

**సూర్య గంభీరావుపేట**



కాంగ్రెస్ హయాంలోనే రాష్ట్రం అభివృద్ధి జరిగిందని, కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని, గ్రామాలు అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ తోనే సాధ్యమని, టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే కటకం మృత్యుంజయం, డిసిసి జిల్లా అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్ లు అన్నారు. సోమవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. డిసిసి జిల్లా అధ్యక్షులుగా సంగీతం శ్రీనివాస్ ఎన్నికైన తర్వాత మొట్టమొదటిసారి మండల కేంద్రానికి రావడంతో ఆయనను శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం సబండవర్గాలకు సంక్షేమ పథకాలు అందిస్తుందని, రుణమాఫీ ఉచిత బస్సు సన్న బియ్యం జీరో కరెంట్ బిల్ తదితర పథకాలతో అన్ని వర్గాల ప్రజలు లబ్ధి పొందుతున్నారని అన్నారు. ఈనెల 17న జరిగే గ్రామ పంచాయతీ ఎన్నికలలో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. బిఆర్ఎస్ హయాంలో మండలంలో ఏమీ అభివృద్ధి జరగలేదని, తెలంగాణలోనే మొట్టమొదటి కేజీ టు పీజీ నిర్మించామని గొప్పలు చెప్పుకోవడం తప్ప, నిర్మాణంలో కోట్ల రూపాయలు దండుకున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు హమీద్, మాజీ సర్పంచ్ శ్రీధర్ పంతులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోటలింగం, నాయకులు నిమ్మల తిరుపతి గౌడ్ నుశ్రత్ ఎర్ర నర్సయ్య వెంకటి బాలయ్య మల్లయ్య తదితర నాయకులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యానికి నిబద్ధత చాటిన గల్ఫ్ కార్మికుడు కట్ట బాబు

**సూర్య బోయినిపల్లి**




మండలం తడగొండ గ్రామానికి చెందిన కట్ట బాబు ఉపాధి నిమిత్తం కార్మికునిగా గల్ఫ్ దేశాల్లో జీవనం సాగిస్తున్నప్పటికీ ప్రజాస్వామ్యంపై తన విశ్వాసాన్ని చాటుకున్నారు. రెండో విడత పంచాయతీ ఎన్నికల్లో పాల్గొనేందుకు స్వంత ఖర్చులతో స్వదేశానికి వచ్చి ఓటు హక్కును వినియోగించుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు హక్కు ప్రతి పౌరుడికి ఉన్న బాధ్యత అని, గ్రామాభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ తప్పకుండా ఓటు వేయాలని పిలుపునిచ్చారు. ఆయన చర్య గ్రామస్థులకు ప్రేరణగా నిలిచింది.

# ఎన్నికల్లో కాంగ్రెస్ అభివృద్ధికి పట్టం కట్టిన ప్రజలు

## - ప్రతిపక్షాల అసత్య ఆరోపణలు బేఖాతరు - ఎమ్మెల్యే డాక్టర్ ఎం. సంజయ్ కుమార్

**సూర్య జగిత్యాల**

కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి, సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొందిన ప్రజలు తనపై నమ్మకంతో గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తిరుగులేని ఆధిక్యం అందించారని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని పొన్నాల గార్డెన్స్ లో జగిత్యాల నియోజకవర్గంలో ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ బలపరిచిన 70 మంది సర్పంచులు, ఉప సర్పంచ్‌లు వార్డు సభ్యులు గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందగా 65 మంది గ్రామ పంచాయతీ సర్పంచ్,ఉప సర్పంచ్ పాలకవర్గ సభ్యులను ఎమ్మెల్యే డాక్టర్ ఎం సంజయ్ కుమార్ శాలువాతో సత్కరించి అభినందించారు. మాజీ ఎంపీ మధుయాష్కీ గౌడ్ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తనను నమ్మి అభివృద్ధి కాంక్షించి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సన్న



బియ్యం, రేషన్ కార్డులు, ఉచిత కరెంట్, ఉచిత బస్సు ఇలా అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందన్నారు.తెలంగాణ రాష్ట్రంలో పండగలా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలతో ఇందిరమ్మ రాజ్యం నడుస్తుందన్నారు. ప్రతి పక్షాలు అసత్య ఆరోపణలు చేసిన జగిత్యాల ప్రజలు అభివృద్ధి వైపు నిలిచి కాంగ్రెస్ పార్టీ మద్దతుదారులను భారీ మెజారిటీలతో గెలిపించారనీ అన్నారు. తాను బలపరిచిన వారిలో 70 మంది సర్పంచ్ అభ్యర్థులు విజయం సాధించడంతో వారికి ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. తనపై నమ్మకం తో ఉన్న సర్పంచులు వారి పాలకవర్గ సభ్యులు తనతో కలిసి రావడానికి ముందుకు వచ్చిన వారికి ఎమ్మెల్యే స్వాగతించారు. తెలంగాణ రాష్ట్రంలో గ్రామాల అభివ్రుద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందనీ, కాంగ్రెస్ ప్రభుత్వ మద్దతుతో గ్రామాల అభివ్రుద్ధి కోసం ప్రజలు ఆలోచన చేస్తున్నారని అందులో భాగంగానే కాంగ్రెస్ మద్దతుదారుల గెలుపే సాక్ష్యం అని అన్నారు. జగిత్యాల నియోజకవర్గం లోని గిరిజన గ్రామాలు, తండాలకు నిధుల కోసం జిల్లా మంత్రిని కోరడం జరిగిందనీ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో గొప్ప పాత్ర పోషించిన మాజీ ఎంపీ మధుయాష్కీ గౌడ్‌కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఎమ్మెల్యే. ముఖ్య మంత్రి, జిల్లా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ సహకారంతో జగిత్యాల నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తా అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజంగి నందయ్య, కెడిసిసి జిల్లా మెంబర్ ముప్పాళ్ళ రామచందర్ రావు, మాజీ మున్సిపల్ చైర్మన్‌లు గిరి నాగభూషణం, అడువల జ్యోతి లక్ష్మణ్,మోర హనుమండ్లు, పాక్స్ చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి,మాజీ జడ్పీటీసీ మనోహర్ రెడ్డి, మండల నాయకులు రవీందర్ రావు,కోల శ్రీనివాస్, బాల ముకుందం, నక్కల రవీందర్ రెడ్డి, మహిపాల్ రెడ్డి,సురేందర్ రావు, రౌతు గంగాధర్, గోడిసెల గంగాధర్, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# పోలింగ్ సిబ్బందికి తిరుగు ప్రయాణ సౌకర్యం కల్పించాలి

**సూర్య జగిత్యాల అర్బన్**



గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా విధులు నిర్వర్తిస్తున్న పోలింగ్ సిబ్బందికి తిరిగి ప్రయాణ సౌకర్యం కల్పించాలని స్టేట్ టీచర్స్ యూనియన్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన, కార్యదర్శులు బైరం హరి కిరణ్, పాలెపు శివరామకృష్ణలు స్థానిక సంస్థల అతను అదనపు కలెక్టర్ బి.రాజ గౌడ్‌ను కోరారు. ఈ మేరకు సోమవారం అదనప్ను కలెక్టర్ ఛాంబర్‌లో వినతి పత్రం సమర్పించారు. వారు మాట్లాడుతూ ఇంతవరకు జరిగిన రెండు పేస్‌లలో పోలింగ్ విధులు ముగిసే సరికి సిబ్బందికి అర్ధరాత్రి అవుతున్న సందర్భంగా వారికి, ముఖ్యంగా మహిళా సిబ్బంది తీవ్ర ఇబ్బందులు ఎదుర్కన్నారని అన్నారు. జరగబోయే మూడో పేస్ లో ఇంటీరియర్ మండలాలు ధర్మపురి, బుగ్గారం, గొల్లపల్లి, వెలుగటూర్, ఎండపల్లి, పెగడపల్లి ఉండడం వల్ల పోలింగ్ ముగిసిన తర్వాత అర్ధరాత్రి బస్ సౌకర్యం సరిగా ఉండదన్నారు.కావున జిల్లా ఎన్నికల అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని రవాణా సౌకర్యం కల్పించాలని ఎస్టియు నాయకులు కోరారు.

# పొలాస గ్రామ పంచాయతీ పాలక వర్గాన్ని సన్మానించిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల రూరల్ మండలం పొలాస గ్రామం నూతన ఉపసర్పంచ్ వార్డు మెంబర్స్ గెలుపొందగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బోగ శ్రావణిని వారి స్వగృహంలో సోమవారం మర్యాదపూర్వకంగా కలువగా గెలుపొందిన ఉప సర్పంచ్, వార్డ్ మెంబర్లను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మిల్కూరి రాజన్న, కుర్మా రమేష్, ఓల్లాల రాజశేఖర్, బుర్ర వేణు, గనివేని నవీన్, గడ్డి మల్లేష్, ఎడ్ల మాధవి-మల్లేష్, గుండేటి శ్రీకాంత్, జుంగోని అజయ్, రెంటం గంగారెడ్డి, గోసంగారి నాగరాజు, మెల్ల లక్ష్మణ్, సిరికొండ గణేష్, బిరుదుల లచ్చన్న, బోనగిరి నడిపి గంగన్న, మామిడి పెల్లి రాజేందర్, మడ్డి మల్లేష్, అటుకుల సులోచన, బాపూరపు గంగన్న తదితరులు పాల్గొన్నారు.

# నూతనంగా సర్పంచ్‌లుగా గెలిచిన బిఆర్ఎస్ పార్టీ సర్పంచులకు సన్మానం

**సూర్య కొడిమ్యాల**



కొడిమ్యాల మండలంలోని హిమ్మత్ రావుపేట గ్రామంలో సోమవారం రోజున బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు గెలుపొందిన సర్పంచులను మండలంలోని హిమ్మత్రావుపేట గ్రామానికి చెందిన మల్యాల అనసూర్య, తిప్పాయిపల్లి గ్రామానికి చెందిన ల్యాగల రాజేశం, నరసింహపల్లి గ్రామానికి చెందిన ఉక్కురి అర్చన, శనివారం పేట గ్రామానికి చెందిన గోలి ఐలయ్య, శ్రీరాములపల్లి గ్రామానికి చెందిన కోరండ్ల స్వప్న,అలాగే ఏకగ్రీవంగా ఎన్నిక అయిన చింతలపల్లి గ్రామానికి చెందిన ఎలకపల్లి సుమలతతో పాటు హిమ్మత్ రావుపేట, నరసింహులపల్లి, చెప్యాల గ్రామాలకు చెందిన ఉప సర్పంచ్‌లు ఎన్నికైన పునుగోటి కృష్ణారావు, జిల్లెల నరేష్, జిడిగె సాయిలను సోమవారం రోజున మాజీ జెడ్పిటిసి దంపతులు పునుగోటి ప్రశాంతి కృష్ణారావు, బిఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు పులి వెంకటేష్ గౌడ్‌ల ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సన్మానించి, స్వీట్లు తినిపించి, పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.వారి వెంట మల్యాల మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కోరండ్ల నరేందర్ రెడ్డి నాయకులు బండ పెల్లి అంజన్ కుమార్,దుబ్బాక శ్రీనివాస్, ఆకునూరి మల్లయ్య, ఏగుర్ల తిరుపతి,మల్యాల మహిపాల్ డేవిడ్ సోలమాన్, నాయకులు ఉన్నారు.

# వేములకుర్తిలో అయ్యప్ప పడిపుజ

**- స్వామివారికి పంచామృత అభిషేకాలు**

**- భజన సంకీర్తనలు, వేటతుల్లి ఆట ఆడిన అయ్యప్పలు**

**సూర్య ఇబ్రహింపట్నం**



జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలంలోని వేములకుర్తి గ్రామంలో న్యావనంది వినోద్ కత్తిస్వామి, న్యావనంది నవిన్‌ల స్వగృహంలో సోమవారం మెట్‌పల్లి పటణ అయ్యప్ప స్వామిఅలయ అర్చకులు అశోక్ శర్మల కరకమములచే గణపతి,సుబ్రహ్మణ్యం కలిశ, గంట, అయ్యప్ప స్వామి అభిషేకాలు,అయ్యప్ప స్వామి అష్టోత్తర, స్వామి వారి 18 మెట్ల పూజ కార్యక్రమం,అయ్యప్ప స్వామికి పంచామృత అభిషేకాలు నిర్వహించారు.భక్తులు అయ్యప్ప స్వామి దీక్ష పరులు భజన సంకీర్తనలు అలరించాయి.పూజా కార్యక్రమం అనంతరం స్వామివారికి ఎంతో ఇష్టమైన వేటతుల్లి ఆట ఆడారు.18 మెట్లలకు ప్రత్యేక పుజలు చేసీ కర్పూరం వెలిగించారు.ఈ కార్యక్రమంలో గురుస్వాములు ఎలిగేటీ రమేష్,అంకతి భరత్ కుమార్,బండారి మారుతి,సొడల సంజివ్,జిందం శ్రీనివాస్,అరె రమేష్,పుప్పాల రాజేష్,గడ్డం పురుషోతం, పత్తిపాక దామెధర్,సోమ ప్రవిణ్,దేశెట్టీ రమేష్,బాజవేని వెంకటేష్ అయ్యప్ప స్వామి దీక్ష పరులు, మహిళలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో మధుయాష్కి గౌడ్ పాత్ర కీలకం

**- మాజీ మంత్రి జీవన్ రెడ్డి**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో మధుయాష్కి గౌడ్ పాత్ర కీలకం అని, పీసీసీ ప్రచార కమిటీ సారధి చైర్మన్‌గా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఎనలేని కృషి చేశారని మాజీ మంత్రి జీవన్ రెడ్డి అన్నారు. సోమవారం జగిత్యాల ఇందిరా భవన్లో మధుయాష్కి గౌడ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి మధుయాష్కీ గౌడ్‌కు శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఉద్యమ నాయకుడిగా పార్లమెంటులో తెలంగాణ అంశాన్ని చర్చకు లేవనెత్తి తెలంగాణ ఆవశ్యకతను చాటి చెప్పారు.నిరుపేదల హక్కుల కల్పన కోసం కామారెడ్డి డిక్లరేషన్‌లో రాహుల్ గాంధీ పేర్కొన్న 42 శాతం బీసీ రిజర్వేషన్ అమలు కోసం కృషి. తెలంగాణ ప్రభుత్వం అసెంబ్లీ శాసన మండల తీర్మానం చేసి రిజర్వేషన్ అమలు కోసం కృషి చేసింది. బడుగు బలహీన వర్గాల కోసం మధుయాష్కి గౌడ్ చేస్తున్న కృషికి అండగా నిలుస్తామని జీవన్ రెడ్డి అన్నారు. జగిత్యాల జిల్లా కు మధు యాష్కీగౌడ్ పార్లమెంటు సభ్యుడుగా చేసిన సేవలు అభినందనీయం.

# రామకృష్ణలో విజయవంతమైన క్యాంపస్ డ్రైవ్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాల జిల్లా కేంద్రంలోని రామకృష్ణ డిగ్రీ పీజీ కళాశాల మ్యాజిక్ బస్సు ఫౌండేషన్ సంయుక్తంగా కళాశాల ఆవరణలో నిర్వహించిన క్యాంపస్ డ్రైవ్ లొ వివిధ కళాశాలలకు చెందిన డిగ్రీ చివరి సంవత్సరం పూర్తిచేసిన విద్యార్థులు సుమారుగా 400 మంది పాల్గొన్నారు. 180 మంది విద్యార్థులు వివిధ కంపెనీలలో తుది దశకు చేరుకున్నారు. ఇట్టి క్యాంపస్ డ్రైవ్‌లో ప్రముఖ సాఫ్ట్వేర్ సంస్థ టెక్ మహీంద్రాతో పాటు మరో 8 బహుళ జాతి సంస్థలు పాల్గొని అర్హులైన విద్యార్థులను ఎంపిక చేసినారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ యాద రామకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతోపాటు ఉద్యోగాలు అందించుటకు ప్రతి సంవత్సరం తమ కళాశాల తరపున ఇలాంటి క్యాంపస్ డ్రైవ్‌ల నిర్వహణ జరుగుతోందని,ఈ ప్రాంత విద్యార్థులు అవకాశాలను వినియోగించు కొని కార్పొరేట్ ఉద్యోగాలను సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమం లో కళాశాల డైరెక్టర్ పల్లెర్ల నరేష్, ప్రిన్సిపాల్ కొక్కుల రాజేందర్, ప్లేస్మెంట్ ఆఫీసర్ బి మల్లేష్, మ్యాజిక్ బస్సు ప్రతినిధులు పవిత్ర, శివ వివిధ కంపెనీల రిక్రూటర్స్ పాల్గొన్నారు.





నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com

పెద్దపల్లి

మంగళవారం 16 డిసెంబర్ 2025




# కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులనే ఎన్నుకోండి

## - పెద్దపల్లి శాసనసభ్యులు విజయరమణ రావు

**సూర్య-పెద్దపల్లి రూరల్**

కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులనే ఎన్నుకోవాలని పెద్దపల్లి శాసనసభ్యులు విజయరమణ రావు అన్నారు. మండలంలోని మండలం నిట్టూరు, పెద్దకల్వల, అప్పన్నపేట గ్రామాల్లో గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులకు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించి కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ కాంగ్రెస్ తోనే పల్లెల ప్రగతి సాధ్యమవుతుందని, గ్రామాల్లో మౌలిక సదుపాయాలతో పాటు అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. పెద్దకలువల గ్రామంలో సలేంద్ర ధనలక్ష్మి సంతోష్ గెలిపిస్తే విప్పల దారి బిజేపీ నుండి ఎల్లమ్మ చెరువు కట్ట వరకు బీట్ రోడ్డు నిర్మాణం, బూర్ల చెట్టు ఎస్ ఆర్ ఎస్ పి కెనాల్ వెంట నిమ్మనపల్లి రోడ్డు వరకు మెటల్ రోడ్డు నిర్మాణం, వాగు ఒడ్డు నుండి కొదురుపాక వరకు పొలాలకు మెటల్ రోడ్డు, కమ్యూనిటీ హాల్స్ గౌడ,యాదవ, ఎస్సీ మాల, నాయిని బ్రాహ్మణ కాల్వ కట్ట నీళ్లు వచ్చినప్పుడు ఓవర్ ఫ్లో సమస్య కు పరిష్కారం



నూతన బ్రిడ్జి నిర్మాణం, ఊర్లో నూతన సీసీ రోడ్లు, డ్రైనేజీలు, ఇందిరమ్మ ఇళ్లులు, వాగు ఒడ్డుకి అందరికి ఉపయోగపడేలా నూతన స్మశాన వాటికి నిర్మాణం, ఎండోమెంట్‌లో శివాలయంకి 40 లక్షల ఇచ్చిన విధంగా మల్లన్న ఆలయం పునర్నిర్మాణం కి పూర్తి సహకారం, లింగరాయ కుంట నుండి బోజన్న చెరువు వరకు మట్టి రోడ్డు నిర్మాణం పునర్నిర్మాణం చేస్తానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా పని చేస్తున్నామని అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థులు గెలిస్తే గ్రామాలను మరింత అభివృద్ధి చేయవచ్చని, దేశంలో ఎక్కడలేని విధంగా ప్రజలకు సన్న బియ్యం అందిస్తున్న ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా వొడిదుడుకులను ఎదుర్కొంటూనే అభివృద్ధి, ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ముందుకు తీసుకువెళ్తున్నట్లు చెప్పారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణంతో పాటు ఉచిత కరెంటు, రెండు లక్షల రుణమాఫీ, ఆరోగ్యశ్రీ పథకం 10 లక్షలకు పెంపు, పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ, సన్నవడ్లపై బోనస్, కటింగ్‌లు లేకుండా వడ్ల కొనుగోలు వంటి ప్రజా ఉపయోగ పనులను తాము అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలను గుర్తించి ఎన్నికల్లో తాము బలపరిచే అభ్యర్థులను గెలిపిస్తే ప్రజలకు మరింత మేలు జరుగుతుందని ఎమ్మెల్యే విజయ రమణ రావు అన్నారు. ఆయా గ్రామాల్లో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులు చేయబోయే పనులను వివరించగా వాటన్నిటికీ ఎమ్మెల్యేగా నిధులు కేటాయించి గ్రామాల అభివృద్ధికి సహకరిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. రెండేళ్ల పదవీ కాలంలో అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేశానని, గ్రామాల్లో తాను సూచించిన వారిని సర్పంచులుగా గెలిపిస్తే గ్రామాలు అభివృద్ధి బాటలో పయనిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ కారంగుల రమేష్, పెగడ రమేష్, వడ్నాల రమేష్, సలేంద్ర రాజయ్య, కార్యకర్తలు గ్రామాల ప్రజలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సేవే నా లక్ష్యం - కత్తెర గుర్తు ఓటేసి గెలిపించండి...!!

## - గ్రామ సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తా - ఉత్తమ పంచాయతీగా తీర్చిదిద్దుతా

## - సర్పంచ్ అభ్యర్థి సబ్బు రేణుక-శ్రీధర్

**సూర్య ఎలిగేడు**

ఎలిగేడు మండలం నారాయణ పల్లిబ్రిగ్రామ సర్పంచ్ అభ్యర్థి సబ్బు రేణుక - శ్రీధర్... తమకు ఒకసారి అవకాశం ఇవ్వాలని, గ్రామాన్ని సమగ్రంగా అభివృద్ధి చేస్తానని గ్రామ ప్రజలను కోరారు. తన గుర్తు అయిన కత్తెర కు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భం గా అభ్యర్థి సబ్బు రేణుకా - శ్రీధర్ మాట్లాడుతూ... తాను రాజకీయాల్లోకి కేవలం ప్రజలకు సేవ చేయడానికే వచ్చానని స్పష్టం చేశారు. గతంలో కూడా గ్రామ అభివృద్ధికి తన వంతు సహాయ, సహకారాలు అందించానని గుర్తు చేశారు. మళ్లీ ప్రజలకు సేవ చేయడానికే పోటీకి దిగానని, కాబట్టి తమ అమూల్యమైన ఓటును వేసి, అత్యధిక మెజార్టీతో గెలిపించాలని గ్రామస్తులను



విజ్ఞప్తి చేశారు.

**- గ్రామీణ సమస్యలు నాకు తెలుసు...**

**- 10ఏళ్లుగా ప్రజలతో కలిసి పనిచేస్తున్నా తాను..**

రైతుగా గ్రామీణ ప్రాంత ప్రజల సమస్యలు, కష్టాలు తనకు పూర్తిగా తెలుసునని తెలిపారు. గత 10 ఏళ్లుగా ప్రజలతో కలిసి పనిచేస్తూ, వారి ఆదరాభిమానాలను పొందానని అన్నారు. ప్రజలు తమపై ఉంచిన నమ్మకంతో, వారి సహకారంతో సర్పంచ్ గా గెలిస్తే...తాను గ్రామాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

**- అభివృద్ధి హామీలు...**

పేద విద్యార్థులకు ఆర్థికంగా సహాయం, గ్రామంలో వైద్య శిబిరాల ఏర్పాటు, గ్రామంలోని సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరించి, మన నారాయణ పల్లి గ్రామాన్ని మండలంలోనే ఉత్తమ గ్రామ పంచా యతీగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. కేవలం రాజకీయాల కోసం కాకుండా ప్రజలకు సేవ చేయాలనే పవిత్ర ఉద్దేశంతోనే తాను పోటీకి దిగానని ఆయన స్పష్టం చేశారు.

# స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత పోలింగ్‌కు ప్రజల సహకారం అవసరం

## - పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి

**సూర్య - పెద్దపల్లి రూరల్**



మూడో విడత గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి రూరల్ పరిధిలోని రాఘవాపూర్, అప్పన్న పేట, పెద్ద కల్వల గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన భద్రతా చర్యలను పరిశీలించి, పోలీస్ అధికారులు, సిబ్బంది, స్థానిక ప్రజలతో మాట్లాడి ఎన్నికల సమయంలో శాంతి భద్రతలు కాపాడుకోవాల్సిన అవసరంపై అవగాహన కల్పించారు. డీసీపీ మాట్లాడుతూ స్వేచ్ఛాయుతంగా, నిష్పక్షపాతంగా, ప్రశాంత వాతావరణంలో పోలింగ్ జరిగేలా ప్రతి ఒక్కరూ పోలీస్ శాఖకు పూర్తి సహకారం అందించాలని డీసీపీ ప్రజలను కోరారు.పోలింగ్ రోజున తమ ఓటు హక్కును స్వేచ్ఛాయుతంగా, నిష్పక్షపాతంగా వినియోగించుకోవాలి.పోలింగ్ కేంద్రాల్లో విధులు నిర్వహిస్తున్న పోలీస్ మరియు ఎన్నికల అధికారులకు పూర్తి సహకారం అందించాలి. ఎన్నికల ప్రక్రియ మొత్తం ప్రశాంతంగా సాగేందుకు బాధ్యతాయుతంగా ప్రవర్తించాలి. పోలింగ్ కేంద్రాల వద్ద గుంపులుగా చేరడం, గొడవలు చేయడం లేదా ఉద్రిక్తత సృష్టించడం చేయరాదు. ఇతర ఓటర్లను భయపెట్టడం, ప్రభావితం చేయడం లేదా ఓటు హక్కును అడ్డుకోవడం నేరమని పోలీసులు హెచ్చరించారు. మద్యం సేవించి పోలింగ్ కేంద్రాల వద్దకు రావడం పూర్తిగా నిషేధమని స్పష్టం చేశారు. తప్పుడు ప్రచారం, వదంతులు, రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయరాదని సూచించారు. ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు. ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఏసీపీ జి.కృష్ణ, పెద్దపల్లి సీఐ ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

# బడిబయటి పిల్లల సర్వే...

**సూర్య-పెద్దపల్లి రూరల్**



జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు 2025-26 సంవత్సరానికి గాను బడి బయటి పిల్లల సర్వే సోమవారం మండలం లోని రాఘవపూర్ స్కూల్ కాంప్లెక్స్ పరిధిలోని గౌరెడ్డి పేట గ్రామ పరిధిలోని పలు ఇటుక బట్టి లలో సర్వే నిర్వహించారు. ఇప్పటి వరకు నిర్వహించిన సర్వేలో 105 మంది పిల్లలను గుర్తించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ సియర్పి బొజ్జ శ్రీలత, కుంబాల సుధాకర్, ఎనగందుల శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

# ప్రవీణ్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన బాబుమియా

**సూర్య, సెంటినరీ కాలనీ**



చందాపూర్ గ్రామానికి చెందిన జూల ప్రవీణ్ ఇటీవల గుండె పోటుతో మృతి చెందగా కుటుంబసభ్యులకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు మహమ్మద్ బాబూమియా రూ.5000/- ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్వామి, సాయి, తపస్సుమ్‌లు పాల్గొన్నారు.

# మళ్లీ కనిపించిన పెద్దపులి అడుగులు

**సూర్య-గోదావరిఖని**



ఇక్కడి సింగరేణి మేడిపల్లి ఓపెన్ కాస్ట్ ప్రాజెక్ట్ వెస్ట్ చెక్ పోస్ట్ ప్రాంతంలో సోమవారం కూడా పెద్ద విగా, గుండ్రంగా, నాలుగు వేళ్లతో, మధ్యలో పెద్ద మెత్తని ప్యాడ్ గుర్తు తో ఉన్న పెద్దపులి అడుగులను అటవీశాఖ అధికారులు గుర్తించారు. శనివారం రాత్రి గోదావరి నది మీదుగా మేడిపల్లి ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టు పరిసర ప్రాంతాల్లో సంచరించిన పెద్ద పులి ఆదివారం రాత్రి కూడా సంచరించినట్లు అధికారులు నిర్ధారించారు. ఈ మేరకు కాళేశ్వరం సర్కిల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ (సిసిఎఫ్) డాక్టర్ బి.ప్రభాకర్ మేడిపల్లి ఓపెన్ కాస్ట్ ప్రాజెక్ట్ పరిసర ప్రాంతాల్లో టైగర్ పగ్ మార్క్‌లను పరిశీలించారు. ఆయన వెంట జిల్లా అటవీ శాఖ అధికారి సిహెచ్.శివయ్యతోపాటు స్థానిక అధికారులు ఉన్నారు. ఇదిలా ఉండగా పెద్దపులి ఆచూకీ తెలుసుకునేందుకు ఏర్పాటు చేసిన ట్రాకింగ్‌లో ఎటువంటి ఆనవాళ్ళు కనిపించకపోగా, ప్రాజెక్టుకు సంబంధించిన డంప్ వన్‌లోకి అడుగులు ఉండడంతో ఇంకా పెద్దపులి ఇక్కడే ఉంది అనేది స్పష్టమవుతుంది. సమీప గ్రామాల ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని అటవీశాఖ అధికారులు సూచిస్తున్నారు.

# గ్యాస్ పొయ్యి పై గుర్తుకు ఓటు వేసి గెలిపించండి

**సూర్య ఎలిగేడు**

ఎలిగేడు మండలం ధూళికట్ట గ్రామపంచాయతీ 12వ వార్డ్ అభ్యర్థిగా ఇరుగురాల సుగుణ మల్లయ్య ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా సుగుణ మాట్లాడుతూ 12వ వార్డులో ఎటువంటి సమస్యలు, ఇబ్బందులు ఉన్న వాటన్నిటిని పరిష్కా మార్గం కనుగొని పూర్తి చేస్తానని ఓటర్లకు హామీ ఇచ్చారు. గత ఎన్నికల్లో ఓడిపోయిన ఈసారి తప్పకుండా నాకు ఓటు వేసి గెలిపించాలని అన్నారు.12 వ వార్డు అభివృద్ధికి నా వంతు కృషి చేస్తానని తెలియజేశారు గుర్తుకు ఓటు వేసి నన్ను గెలిపించాలని సుగుణ ఓటర్లను కోరారు.

# పెంచికల్ పేట్ సర్పంచ్‌కి సన్మానం

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండలంలో గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన పెంచికల్ పేట్ సర్పంచ్ పల్లె మాధవి-నారాయణలతో పాటు పెంచికల్ పేట్ గ్రామ వార్డు సభ్యులను, పేరపల్లి గ్రామ ఉప సర్పంచ్ & వార్డు సభ్యులను, సిద్దిపల్లె వార్డు సభ్యులను బీఆర్ఎస్ మండల కన్వీనర్ తాటి కొండ శంకర్‌ను వారి నివాసంలో మర్యాద పూర్వకంగా శాలువాలు కప్పి ఘనంగా సన్మానం చేశారు.

# అభివృద్ధే లక్ష్యంగా పని చేయాలి

## - నూతన సర్పంచులకు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి హితవు

**సూర్య, తిమ్మాపూర్**

గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఎన్నికైన సర్పంచులు అభివృద్ధే లక్ష్యంగా పని చేయాలని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ హితవు పలికారు.మానకొండూర్ నియోజకవర్గవ్యాప్తంగా జరిగిన రెండో విడత పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మద్దతుతో గెలుపొందిన సర్పంచులు, వార్డు సభ్యులు సోమవారం ఎల్ఎండీ కాలనీలోని క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసేందుకు వచ్చినప్పుడు వారిని శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రజల మద్దతుతో గెలుపొందిన సర్పంచులు, వార్డు సభ్యులు ప్రజల సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పాటుపడాలన్నారు. ముఖ్యంగా గ్రామంలో పారిశుద్ధ్యం, డ్రైనేజీ వ్యవస్థ, మంచినీరు,విద్యుత్ వంటి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. గ్రామాభివృద్ధితో పాటు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించినప్పుడు వారి అభిమానాన్ని చూరగొంటారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటి వరకు రెండు విడతల్లో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో మెజార్టీ పంచాయతీలను కాంగ్రెస్ పార్టీ మద్దతుదారులే కైవసం చేసుకున్నారని ఆయన చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలతో లబ్ధిపొందడం వల్లనే ప్రజలు పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు పట్టంగట్టార న్నారు. ఇదే హవా మూడో విడత ఎన్నికల్లోనూ కొనసాగుతోందని ఆయన చెప్పారు. కాంగ్రెస్ పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యం మెండని, అందుకే పలు గ్రామాల్లో ఇద్దరు,ముగ్గురు కాంగ్రెస్ మద్దతుదారులు పోటీ పడ్డారని, ఈ కారణంగానే ఆయా గ్రామాల్లో గెలుపు చేజారి పోయిందని ఎమ్మెల్యే కవ్వంపల్లి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్, ఇల్లంతకుంట, బెజ్జంకి, మానకొండూర్ మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, ముక్కిస రత్నాకర్ రెడ్డి, నందగిరి రవీంద్ర చారి, మండల పరిషత్ మాజీ అధ్యక్షులు శ్రీగిరి రంగారావు, ఊట్కూరి వెంకట రమణారెడ్డి, గుడిసె అయిలయ్య, పార్టీ నాయకులు తుమ్మనపల్లి శ్రీనివాసరావు, గోపు మల్లారెడ్డి, కుంట రాజేందర్ రెడ్డి, గంకిడి లక్ష్మారెడ్డి, తుమ్మనపల్లి సంధ్య, బి.రాఘవరెడ్డి, ఐరెడ్డి మహేందర్ రెడ్డి, బుధారపు శ్రీనివాస్, మామిడి అనిల్ కుమార్, చింతల లక్ష్మారెడ్డి, పోలు రాము, రమేశ్, గట్టు తిరుపతి, మధుకర్ రెడ్డి, గూడెల్లి శ్రీకాంత్, బైర సంతోష్, కంకణాల రాంప్రసాద్ రెడ్డి, మల్లికార్జున్, చిలువేరు శ్రీనివాస్ రెడ్డి కవ్వ పద్మ, చింతల పద్మ, నేరేళ్ల విజయ్ గౌడ్, ఎస్.రమేశ్, నవీన్ రెడ్డి, బుర్ర శ్రీధర్, రెడ్డి, మాడ తిరుపతి రెడ్డి, తాళ్లపల్లి సంపత్ గౌడ్, హరీష్, మీస సత్యనారాయణ,పాకాల వందన, ద్యావ శ్రీనివాస్ రెడ్డి, నల్ల శ్రీనివాస్ రెడ్డి, ముస్కుల శ్రినివాస్ రెడ్డి, ఆర్ తిరుమల్, సాయిరి దేవయ్య, రామిడి తిరుపతి ,శ్రీకాంత్ గౌడ్, వేగోళం శ్రీనివాస్ గౌడ్, అచ్యుత్ గౌడ్, టేకుమల్ల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



# కమ్యూనికేషన్ రంగంలో విప్లవాత్మక మార్పులు

**సూర్య, హుజురాబాద్ రూరల్**



కమ్యూనికేషన్ రంగంలో రోజు రోజుకు విప్లవాత్మకమైన మార్పులు సంభవిస్తున్నాయని, వాటిని అధ్యాపకులు గ్రహించి విద్యార్థులకు అవగతం చేయాలని ఇస్రో ఇండియన్ స్పేస్ రీసర్చ్ ఆర్గనైజేషన్ గ్రూప్ డైరెక్టర్, డాక్టర్ ఏఎన్ సత్యనారాయణ అన్నారు. సోమవారం హుజురాబాద్ మండలం సింగాపూర్ కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ఈసీఈ విభాగం ఆధ్వర్యంలో ఏఐ డ్రైవర్ ఇన్నోవేషన్ ఇన్ కమ్యూనికేషన్స్ అండ్ వివిఎల్ఎస్ఐ అండ్ ఛాలెంజర్స్ అనే అంశం పై వర్క్ షాప్ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్పేస్ అప్లికేషన్స్ టు గ్రాస్ రూట్ లెవెల్ అంతరిక్ష పరిశోధనలు క్షేత్రస్థాయికి అనే అంశం మీద ఆయన మాట్లాడుతూ అంతరిక్ష రంగంలో ప్రపంచంలో ఎన్నో మార్పులు వస్తున్నాయని, అందులో మనదేశం కూడా ముందంజలో ఉన్నదని, ఇటీవల చంద్రయాన్ కార్యక్రమాన్ని నిర్వహించిన విషయము మీకు అందరికి తెలుసునని అన్నారు. అంతరిక్షంలో ఉన్న శాటిలైట్స్ ఎప్పటికప్పుడు మనకు సిగ్నల్స్ అందించి ఎంతో సమాచారాన్ని చేరవేస్తున్నాయని, మనము ఉపయోగించే జిపిఎస్ గ్లోబల్ పొజిషనింగ్ సిస్టం అంతరిక్ష పరిశోధన ఫలితమేనని అన్నారు. వ్యవసాయ రంగంలో మనము మరింత ముందుకు వెళ్లవచ్చునని అన్నారు. విద్యార్థులకు, అధ్యాపకులకు ఎలక్ట్రానిక్స్ రంగంలో పరిశోధనలు, ప్రాజెక్టులు చేయుటకు ఎంతో అవకాశం ఉన్నదని, ఇస్రోకు సంబంధించిన ప్రాజెక్టు కూడా విద్యార్థులు, అధ్యాపకులు చేయాలని, దేశ సాంకేతిక ప్రగతిలో తమ వంతు పాత్ర పోషించాలన్నారు. అనంతరం ప్రిన్సిపాల్, డాక్టర్ శంకర్ మాట్లాడుతూ కమ్యూనికేషన్‌లలో వస్తున్న కొత్త కొత్త మార్పులను అధ్యాపకులు నేర్చుకోవాలన్నారు. అటల్ వారి సహకారంతో వర్క్ షాప్ నిర్వహిస్తున్నామని అన్నారు. సాంకేతిక రంగంలో వస్తున్న నూతన మార్పులను తెలుసుకొని సమాజానికి ఉపయోగపడే ప్రాజెక్టులు చేయించాలని ఆయన అన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్సీ అన్ని శాస్త్రీయ సాంకేతిక రంగంలో ఉపయోగిస్తున్నారన్నారు. రాబోయే అన్ని సాంకేతిక పరికరాలు ఆర్టిఫిషి యల్ ఇంటెలిజెన్సీతో అనుసంధానం చేయబడి ఉంటాయన్నారు. ఈ వర్క్ షాప్ లో ఈసిఈ విభాగాధిపతి డాక్టర్ బి. రమేష్, సమన్వయకర్త డాక్టర్ ఎం. శ్యాం సుందర్, సహ సంబంధమైన కర్త లలిత, అధ్యాపకులు పాల్గొన్నారు.

## సిఐటియు 18వ జాతీయ మహాసభల పతాక ఆవిష్కరణ

**సూర్య, వీణవంక**



సిఐటియు అఖిల భారత 18వ మహాసభలు విశాఖ పట్టణంలో ఈ నెల 31 నుండి జనవరి 4 వరకు జరగనున్నాయి. ఈ సందర్భంగా కేంద్ర కమిటి రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా ఫ్యాక్టరీలు, పని ప్రదేశాల్లో పతాక ఆవిష్కరణలు జరిగాయి. మండల కేంద్రంలోని ఎలబాక గ్రామంలో సిఐటియు మండల కన్వీనర్ పిల్లి రవి యాదవ్ పతక ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాఖలో జరిగే జాతీయ మహాసభలలో దేశంలోని ఉద్యోగ, కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి, పోరాటాలు రూపకల్పన చేయడానికి మహాసభలు దోహదపడతాయన్నారు. కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఉద్యోగ, కార్మిక వర్గం సమరశీల పోరాటాలకు, దీర్ఘకాలిక సమ్మెలకు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిల్లి కుమార్, గణేష్, సన్నీ, జగన్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## రిటైర్డ్ ఉద్యోగులకు ఆటల పోటీలు

**సూర్య, హుజురాబాద్**

పెన్షనర్స్ డే ను పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో సోమవారం హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో రిటైర్డ్ ఉద్యోగులకు క్రీడా పోటీలు జరిగాయి. ఈ పోటీలలో వాకింగ్, షాట్ పుట్, క్యారం, మొదలైన పోటీలు నిర్వహిం చారు. సంఘ సభ్యులు సుమారు వంద మంది క్రీడలలో ఉత్సాహంగా పాల్గొన్నారు. క్రీడల్లో విజేతలకు త్వరలోనే బహుమతులు అందజేయడం జరుగుతుందని సంఘ అధ్యక్షులు ఉస్మాని పాషా తెలిపారు. ఈ కార్యక్రమం లో సంఘం కార్యదర్శి గంజి జనార్ధన్, కోశాధికారి దుర్గాజి, సభ్యులు జయ రామిరెడ్డి, వి.లక్ష్మయ్య, మాడిశెట్టి నర్సయ్య, ఫిజికల్ డైరెక్టర్లు కొన్ని రాజి రెడ్డి, వెంకటరెడ్డి, ఇలాసాగరం వీరస్వామి, లక్ష్మీనారాయణ, సదానందం తదితరులు పాల్గొన్నారు.



## పోలింగ్ రోజు ఇవి నిషేధం

**- అప్రమత్తంగా అభ్యర్థులు**

**సూర్య, హుజురాబాద్**

గ్రామ పంచాయతీ ఎన్నికలు బుధవారం జరుగుతుండడంతో పోటీ చేసే అభ్యర్థులు ప్రచార విషయంలో అప్రమత్తంగా ఉండాలి. - పోలింగ్ స్టేషన్లో, దాని సమీపంలో ప్రచారం చేయరాదు - పోలింగ్ స్టేషన్‌కు 100 మీటర్ల దూరంలోపు ప్రచారం నిషేధం - పోలింగ్ కేంద్రంలో ఓటు వేయాలని ఓటర్లను అడగకూడదు - లౌడ్ స్పీకర్ పోలింగ్ పరిసర ప్రాంతాల్లో వాడరాదు - పోలింగ్ కేంద్రంలో ఎన్నికల గుర్తును ప్రదర్శించరాదు - అభ్యర్థులు పోలింగ్ కేంద్రంలో కార్యకర్తలతో కలిసి ప్రచారం చేయరాదు.

## ఎస్సార్ కళాశాలలో నూతన పాఠ్యపుస్తకాల ఆవిష్కరణ

**సూర్య, కరీంనగర్**



కరీంనగర్‌లోని శ్రీ రాజరాజేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల (స్వయం ప్రతిపత్తి) వృక్షశాస్త్ర విభాగంలో డాక్టర్ పడాల తిరుపతి రచించిన నూతన పాఠ్యపుస్తకాలను కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కల్వకుంట రామకృష్ణ ఘనంగా ఆవిష్కరించారు. నూతన విద్యా విధానం ప్రకారం ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం వృక్షశాస్త్రానికి, అలాగే అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ఎంఎస్సీ బాటనీ విద్యార్థులకు ఉపయోగపడే “నాన్‌వెస్కులర్ ప్లాంట్స్ (నాళిక కణజాల రహిత మొక్కలు)” అనే పుస్తకాన్ని ఈ సందర్భంగా విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలల అధ్యాపక సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ కడారు సురేందర్ రెడ్డి పాల్గొని, పుస్తకం విద్యార్థులకు ఎంతో ఉపయోగకరమని ప్రశంసించారు. కళాశాల వివిధ విభాగాల అధ్యాపకులు, నాన్ టీచింగ్ స్టాఫ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అలరించిన ఇంగ్లీష్ డే వేడుకలు

**సూర్య, రామడుగు**



రామడుగు మండలం వెలిచాల సరస్వతి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో సోమవారం నిర్వహించిన ఇంగ్లీష్ డే వేడుకలు అందరినీ అలరించాయి. ఈ సందర్భంగా పలు స్కిట్స్, ఎగ్జిబిట్స్తో విద్యార్థులకు వివరించారు. అనంతరం స్కూల్ కరస్పాండెంట్ ఉప్పుల శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికి తీసేందుకు ప్రదర్శనలు దోహద పడతాయని పేర్కొన్నారు. ఇంగ్లీష్ డేతో విద్యార్థుల్లో ప్రశ్నించే తత్వం, కొత్త విషయాలు నేర్చుకోవాలనే కుతూహలం పెరుగుతుందన్నారు. ప్రతిఒక్కరూ తమ నిత్య జీవితంలో ఇంగ్లీష్ మాట్లాడడం అలవాటు చేసుకుంటే ఈజీగా వస్తుందన్నారు. అనంతరం విద్యార్థులు ఇంగ్లీష్ టీచర్స్ను శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో స్కూల్ కో కరస్పాండెంట్ ఉప్పుల సత్యం, టీచర్స్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ సర్పంచుల ఘనవిజయం అభినందనీయం

**- వేం నరేందర్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు**

**సూర్య, కరీంనగర్**



కరీంనగర్ నియోజకవర్గంలో 20 గ్రామాలకు గానూ 11 మంది కాంగ్రెస్ అభ్యర్థులను సర్పంచులుగా గెలిపించడంలో కీలక పాత్ర పోషించిన కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జి వెలిచాల రాజేందర్ రావును ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, కరీంనగర్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేకంగా అభినందించారు.వెలిచాల రాజేందర్ రావు ఆధ్వర్యంలో గెలిచిన సర్పంచులు, ఉపసర్పంచులు సోమవారం హైదరాబాద్‌లో వేం నరేందర్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు గ్రామాభివృద్ధికి పెద్దపీట వేస్తామని, సర్పంచులు ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎలగందుల సర్పంచ్ నిమ్మల అంజయ్య, చేగుర్తి సర్పంచ్ భాషవేణి సరోజన, నల్లగుంటపల్లి సర్పంచ్ వడ్లూరి అంజయ్య, చర్లబుత్కూర్ సర్పంచ్ కూర నరేష్ రెడ్డి,దుబ్బపెల్లి సర్పంచ్ మోతే ప్రశాంత్ రెడ్డి, శ్రావణపల్లి సర్పంచ్ బోగొండ ఐలయ్య, ఫకీర్‌పేట సర్పంచ్ బొద్దుల విజయలక్ష్మీనారాయణ, జూబ్లీ నగర్ సర్పంచ్ సుద్దాల కమలాకర్, ఎలబోతారం సర్పంచ్ తిప్పట్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఐదు మండలాల్లో నిషేధాజ్ఞలు

## - ఐదుగురు మించి గుమికూడితే కఠిన చర్యలు - సిపి గౌస్ ఆలం

**సూర్య, వీణవంక**

కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో జరగనున్న మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల దృష్ట్యా పోలీస్ యంత్రాంగం కట్టుదిట్టమైన చర్యలు చేపట్టింది. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా చూడటం, శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా భారతీయ నాగరిక్ సురక్ష సంహిత సెక్షన్ 163 కింద నిషేధాజ్ఞలు విధిస్తూ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం ఐపిఎస్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. వీణవంక, ఇల్లందకుంట, జమ్మికుంట, హుజురాబాద్, వి-సైదాపూర్ ఐదు మండలాల పరిధిలో ఐదుగురు, అంతకంటే ఎక్కువ



మంది వ్యక్తులు గుమికూడటం, సమావేశాలు నిర్వహించడంపై పూర్తి నిషేధం విధించారు. సోమవారం సాయంత్రం 5 గంటల నుండి 17 బుధవారం రాత్రి 11.59 గంటల వరకు అమలులో ఉంటాయని, నిషేధాజ్ఞలను ఉల్లంఘించిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని సిపి గౌస్ ఆలం హెచ్చరించారు. డిసెంబర్ 17న (బుధవారం) జరగనున్న ఎన్నికలు సజావుగా సాగేందుకు ప్రజలందరూ పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు.

# కిసాన్ నగర్‌లో రోడ్లు, డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని బిజెపి నేత సోమిడి వేణు ప్రసాద్ "పొర్లు దండాలు"

**సూర్య కరీంనగర్**





కరీంనగర్ స్మార్ట్ సిటీ పరిధిలోని మూడో డివిజన్ కిసాన్ నగర్ ప్రాంత అభివృద్ధి కోసం, డివిజన్ పరిధిలోని రోడ్లు,డ్రైనేజీల సమస్యల పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం రోజున స్థానిక బిజెపి నేత, కంటెస్టెడ్ కార్పొరేటర్ సోమిడి వేణు ప్రసాద్ నిరసన కార్యక్రమం చేపట్టారు. కిసాన్ నగర్ బీడీ కంపెనీ నుండి మీ సేవ వరకు సోమిడి వేణు మా ప్రాంతాన్ని అభివృద్ధి చేయండి అని పొర్లు దండాలు పెట్టి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సోమిడి వేణు మాట్లాడుతూ కిసాన్ నగర్ ప్రాంత అభివృద్ధి విషయంలో గత ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని ఆరోపించారు. జిల్లా అధికారులకు, కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులకు, ప్రజా ప్రతినిధులకు అనేకమార్లు ఇక్కడి ప్రాంత అభివృద్ధి కోసం వినతి పత్రాలు సమర్పించిన సమస్యలను పరిష్కరించుదామన్న ఆలోచన చేయలేదన్నారు. డివిజన్ ప్రాంత ప్రజల సమస్యలను పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. డివిజన్లో కనీస మౌలిక వసతులైన రోడ్లు, డ్రైనేజీ సమస్యలను పరిష్కరించకపోవడం దారుణం అన్నారు. వర్షాకాలంలో ఇక్కడి ప్రాంతంలోని రోడ్లు, మురికి కాలువల పరిస్థితి దారుణంగా మారి,రోడ్లన్నీ అస్తవ్యస్తంగా తయారవుతున్నాయన్నారు. ఎన్నో మార్లు వినతి పత్రాలు సమర్పించిన ఫలితం లేకపోవడంతోనే, బిజెపి ఆధ్వర్యంలో ఈ నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింద న్నారు. ప్రజలు తీవ్రంగా ఇక్కడి ప్రాంతంలో ఎదుర్కొంటున్న ప్రధాన రోడ్లు, డ్రైనేజీ సమస్యలను ఇప్పటికైనా పరిష్కరించి డివిజన్ ప్రజలకు న్యాయం చేయాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో బిజెపి నాయకులు మెంగని రాజయ్య, బండిపల్లి సంజీవ్,గాలి సురేష్, కళ్యాణ్, సుమన్ చాడ ఆనంద్ మేకల సాయి, కార్యకర్తలు, స్థానిక డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.

## అభివృద్ధిని చూసి కాంగ్రెస్ పార్టీలో చేరికలు

**- చొప్పదండి శాసనసభ్యుడు మేడిపల్లి సత్యం**

**సూర్య, గంగాధర**



కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమన్న నమ్మకంతోనే కాంగ్రెస్ పార్టీలో చేరికల పర్వం కొనసాగుతోందని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. గంగాధర మండలం గర్శకుర్తి గ్రామ సర్పంచ్ చిందం ఆంజనేయులు, ఉప సర్పంచ్ దాది లావణ్య హరీష్, వార్డు సభ్యులు దాది మోహన్, గజ్జెల రేవతి-రవి,చిందం శ్రీనివాస్, వేముల ధనలక్ష్మి,చిప్ప స్రవంతి-సురేశ్, దూస మధు,చిప్ప కమల,కట్ట కావ్య శ్రీ-వేణు,రామిడి శ్రీనివాస్, సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ప్రజా కార్యాలయంలో కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ప్రజా సంక్షేమ పథకాలన అమలు చేయడంలో కాంగ్రెస్ పార్టీ ముందుంటుందని, ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేస్తోందని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామాల్లో అభివృద్ధి జరుగుతుందన్నారు. వర్గంలోని ప్రతి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ వెలిచాల తీర్మల్ రావు, చిప్ప చక్రపాణి,శ్రీనివాస్, గుండ రాజేశం, దూసరాజు, సుధాకర్,కొలిపాక రాజు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

**- వొడితల ప్రణవ్ బాబు**

**సూర్య, హుజురాబాద్ రూరల్**




గ్రామాల సమగ్ర అభివృద్ధి కాంగ్రెస్ లక్ష్యంగా ముందుకు వెళుతుందని, ఈ నెల 17న జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచే అభ్యర్థులను గెలిపించాలని హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు అన్నారు. సోమవారం హుజురాబాద్ మండలంలోని పోతిరెడ్డి పేట, మాందాడి పల్లి, రాజపల్లి, జూపాక గ్రామాలలో ప్రణవ్ బాబు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుంటే, బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి బెదిరింపులకు పాల్పడుతున్నాడని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులకు అండగా తాను ఉంటానని, ఎవరు అధైర్య పడనవసరం లేదని ఆయన హామీ ఇచ్చారు. గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించడం ద్వారా ఆ గ్రామాలు మరింత అభివృద్ధిలోకి వెళ్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్ అభ్యర్థులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాల్లో పూర్తిగా విఫలం

**- ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**

**సూర్య, వీణవంక**



కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాల అమల్లో విఫలమైందని, పూర్తి స్థాయి సంక్షేమ పథకాలు బిఆర్ఎస్ ప్రభుత్వంలో అమలయ్యాయని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. సర్పంచ్, వార్డ్ సభ్యుల ఎన్నికల ప్రచారములో భాగంగా సోమవారం నర్సింగాపూర్‌లో జరిగిన ప్రచారములో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా ప్రభుత్వ హయములో రైతు బంధు, రైతు బీమా, ఉచిత విద్యుత్, రైతు రుణాల మాఫీ, పింఛన్ల పెంపు జరిగింద న్నారు. కానీ ఈ ప్రభు త్వంలో మహిళలకు ఫించన్, తులం బంగారం, కంటి వెలుగు, కేసిఆర్ కిట్, పింఛన్ల పెంపును విస్మరించంద న్నారు. రేపు జరుగబోయే ఎన్నికల్లో మీకు అందుబాటులో ఉండి మీ కోసం పని చేసే మా పార్టీ బిఆర్ఎస్ అభ్యర్థి జడల రమేష్‌ను గెలిపిస్తే, నేను అండగా ఉండి గ్రామాభివృద్ధికి కృషిచేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ బిఆర్ఎస్ నేతలు పాల్గొన్నారు.

## బండి సంజయ్‌ని కలిసిన నూతన సర్పంచులు

**సూర్య రామడుగు**



కరీంనగర్ పట్టణం రేకుర్తి ప్రైవేటు ఫంక్షన్ హాల్లో మొదటి విడత సర్పంచ్ ఎన్నికలలో రామడుగు మండలం నుండి గెలుపొందిన సర్పంచులు తిరుమలాపూర్ మోడీ రవీందర్ కొరటపల్లి మేకల మహేశ్వరి ప్రభాకర్ యాదవ్ పందికుంట పల్లె దయ్యాల లత వీరమల్లు ఉప సర్పంచులు కొక్కెరకుంట మేముండ్ల కుమార్ వన్నారం బండారి లక్ష్మణ్ మోతే కుమ్మరి అనిల్ వెంకట్రావు పల్లె బద్దం లక్ష్మారెడ్డి పందికుంటపల్లె బీర్ల వినోద్ మన్నే విక్రం చిప్పకుర్తి వంగ పలకల మహేందర్‌లు కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌ని కలిసి ఆశీస్సులను తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో రామడుగు ఎన్నికల ఇంచార్జ్ జాడిబాల్ రెడ్డి ఎస్సీ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి గోదరి నరేష్, బీజేవైఎం జిల్లా సభ్యులు ఉదారం విద్య సాగర్, అక్షయ్, జాడి వంశీ జాడి ఎల్లయ్య గొల్లె రాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రయాణీకుల రద్దీని పర్యవేక్షించిన రీజనల్ మేనేజర్

**సూర్య కరీంనగర్**



రెండు రోజుల వరుస సెలవుల అనంతరం డా. బి. ఆర్. అంబేద్కర్ బస్ స్టేషన్, కరీంనగర్ బస్ స్టేషన్ నుండి వివిధ మార్గాలలో ప్రయాణీకుల రద్దీని కరీంనగర్ రీజనల్ మేనేజర్ బి.రాజు, డిప్యూటీ రీజనల్ మేనేజర్ (మెకానికల్) పి.మల్లేశంతో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వివిధ రూట్లలో బస్సుల అందుబాటును పరిశీలించి, కరీంనగర్ బస్ స్టేషన్ అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ ఎల్.మల్లేశం,బస్‌స్టేషన్ సూపర్వైజర్ రామకృష్ణలకు ప్రయాణీకులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా తగినన్ని బస్సులు అందుబాటులో వుండేలా చూడాలని సూచించారు.

## ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకోవాలి

**- ఎస్సై క్రాంతి కుమార్**

**సూర్య, ఇల్లందకుంట**



ప్రజలు ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ప్రశాంత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎస్సై క్రాంతి కుమార్ మండల ప్రజలను కోరారు. సోమవారం సాయంత్రం 5 గంటలతో స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారం ముగియడంతో అప్పట్నుండి ఎన్నికలు అయ్యేవరకు 144 సెక్షన్ అమల్లో ఉంటుందన్నారు. ప్రజలు గుంపులు గుంపులుగా ఉండకూడదని సూచించారు. ఎలక్షన్ పూర్తి అయ్యే వరకు మద్యం షాపులు తెరవరాదన్నారు. ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

## IRSF నేషనల్ రోప్ స్కిప్పింగ్ ఛాంపియన్షిప్‌లో కరీంనగర్ విద్యార్థిని గోల్డ్ మెడల్

**సూర్య కరీంనగర్**



అలీబాగ్, రాయగడ్ జిల్లా, మహారాష్ట్రలో 2025-2026 సంవత్సరానికి గాను నిర్వహించిన IRSF నేషనల్ రోప్ స్కిప్పింగ్ ఛాంపియన్షిప్లో కరీంనగర్ జిల్లా చెందిన అకాడమిక్ ఐస్ పబ్లిక్ స్కూల్ విద్యార్థిని వెంగల్దా సాత్విక్ (అండర్-12 విభాగం) అద్భుత ప్రదర్శనతో గోల్డ్ మెడల్ సాధించి జాతీయ స్థాయిలో తన ప్రతిభను చాటుకుంది. ఈ విజయంతో పాఠశాల యాజమాన్యం,ఉపాధ్యాయులు, శిక్షకులు, తల్లిదండ్రులు సాత్విక్‌ను అబినందిస్తూ, భవిష్యత్తులో మరిన్ని జాతీయ, అంతర్జాతీయ స్థాయి విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ ఘనతతో కరీంనగర్ జిల్లాకు గర్వకారణంగా నిలిచిందని వారు పేర్కొన్నారు.



## బి.ఎడ్ కోర్సులో ఒకటో, మూడో సెమిస్టర్ పరీక్ష రుసుము నిర్ధారణ

**సూర్య కరీంనగర్**

శాతవాహన విశ్వవిద్యాలయం పరిధిలో ఉన్న అనుబంధ కళాశాలలకు బ్యాచిలర్ ఆఫ్ ఎడ్యుకేషన్(బి.ఎడ్) కోర్స్‌లో ఒకటవ, మూడో సెమిస్టర్ ఫీజు గడువును రెగ్యులర్, బ్యాక్లాగ్ కొరకు విడుదల చేసింది. పరీక్షలు జనవరి 2026లో జరుగుతాయని తెలిపారు. పరీక్ష రుసుము 24-12-2025 లోపు కట్టవలసిందిగా, 500 రూపాయల అపరాధ రుసుముతో 30-12-2025 వరకు అనుమతించినట్టు తెలిపారు. ఇతర వివరాలకు విశ్వవిద్యాలయ అంతర్జాల స్థలంలో చూడవలసిందిగా లేదా ఆయా కళాశాలలో సంప్రదించవలసిందిగా శాతవాహన విశ్వవిద్యాలయ పరీక్షలనియంత్రణ అధికారి డా.డి.సురేష్ కుమార్ తెలిపారు.

# సేవే లక్ష్యంగా ముందుకు వెళ్తున్న కాసగోని నిరోషా - కిరణ్

## - నిరోషా - కిరణ్ విజయం ఖాయమంటున్న ప్రజలు

**సూర్య, హుజురాబాద్ రూరల్**



అంకిత భావంతో గ్రామాభివృద్ధి లక్ష్యంగా ప్రజాసేవ చేస్తూ నిజాయితీగా, ప్రజల మధ్యకు వెళ్లి తనను గెలిపించాలని మరోసారి సర్పంచ్ గా విజయం సాధించి సేవ చేసే అవకాశం ఇవ్వాలని కోరుతున్న కాసగోని నిరోషా - కిరణ్ ల పట్ల ప్రజలు సానుకూల వైఖరి చూపుతుండడంతో ఆమె విజయం ఖాయమైందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. రాజకీయాలు కేవలం ఎన్నికల సమయంలో మిగతా రోజుల్లో అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తూ గత ఐదు సంవత్సరాలుగా గ్రామాన్ని ప్రభుత్వ నిధులతో అభివృద్ధి చేసిన కాసగోని నిరోషా - కిరణ్ ప్రచారం గ్రామస్తులకు ఆసక్తి పెంచుతుంది. హ%శీ%గు ఆర్భాటం లేకుండా సాదాసీదాగా తోటి మహిళలతో కలిసి ఆమె చేస్తున్న ప్రచారం ప్రజల్లో ఆమె పట్ల... ఆమె చేసిన సేవ పట్ల... మరింత నమ్మకాన్ని ప్రజల్లో కలిగిస్తున్నారు. ఒక మ్యానిఫెస్టో రూపొందించి అందులో తాము చేసే పనులను చెప్తూ గతంలో చేసిన పనులను కూడా వివరిస్తూ కరపత్రాన్ని విడుదల చేయడం ప్రజల్లో మరింత ఆసక్తిని పెంచింది. సాధారణంగా రాజకీయ నాయకులు నోటికొచ్చిన వాగ్దానాలు చేయడం పరిపాటి కానీ తాను చేసిన పనులు.... చేయబోయే పనులను ఒక కరపత్రంగా విడుదల చేసి... చెయ్యకపోతే తనను అడగవచ్చని చెప్పడం ఆమె నిజాయితీని తెలియజేస్తుందని ప్రజలు అనుకుంటున్నారు. గ్రామంలో దుర్గమ్మ , శివాలయం, పోచమ్మ ఆలయంలను అభివృద్ధి చేయడం, కాలనీలో డ్రైనేజీలు, అర్హులైన నిరుపేదలకు ప్రభుత్వ పథకాలు సక్రమంగా అందే విధంగా ముందు ఉండడం, బతుకమ్మ పండుగ వేడుకల కోసం పనులు చేయించడం, మైసమ్మ కుంట, చెరువును అభివృద్ధి చేసి మోడల్ చెరువుగా కృషి చేయడం, గ్రామపంచాయతీ వద్ద షాపింగ్ కాంప్లెక్స్ ఏర్పాటు చేయడం, ప్రజల ఆరోగ్య అవసరాల తీర్చడం కోసం వైద్య ఆరోగ్యశాఖ సలహాయంతో వైద్య శిబిరాలు నిర్వహించడం లాంటి పనులు చేస్తానని మేనిఫెస్టో ను కాసగోని నిరోషా కిరణ్ విడుదల చేసింది. గ్రామంలోని అన్ని వర్గాల పెద్దమనుషుల ఆలోచనలతో సూచనలను పాటిస్తూ అందరి సమన్వయంతో ముందుకు సాగుతానని ఆమె స్పష్టం చేయడం ప్రజల్లో ఆమె పట్ల విశ్వాసం కలుగుతుంది. ఎంత మంది పోటీదారులున్న ప్రజల్లో విశ్వాసం ఆమె కల్పిస్తుండడంతో ఆమె విజయం ఖాయంగా కనబడుతుందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.

# అందరి మద్దతుతో ముందున్న రావుల అనిత - వెంకట్

## - కాట్రపల్లిలో అనిత ది గెలుపు బాట

**సూర్య, హుజురాబాద్ రూరల్**



గ్రామంలోని అన్ని వర్గాల ప్రజల మద్దతుతో కాట్రపల్లి గ్రామ సర్పంచ్ గా పోటీ చేస్తున్న రావుల అనిత వెంకట్ రేసులో ముందుంది. కాట్రపల్లి గ్రామంలో ఎంపీటీసీ సభ్యురాలుగా పని చేసిన అనుభవం ఉన్న రావుల అనిత - వెంకట్ సర్పంచ్ గా పోటీ చేస్తుండడంతో గ్రామస్తులు ఆమె పట్ల పూర్తి విశ్వాసం ప్రకటిస్తున్నారు. గ్రామంలో మహిళా సంఘ భవనము, రైతు సంఘ భవనము నిర్మించడానికి కృషి చేస్తానని అనిత - వెంకట్ అన్నారు. నిరుపేదలైన గ్రామస్తులు ఎవరైనా మృతి చెందితే వారికి దహన ఖర్చుల కింద డబ్బులు అందించే ప్రయత్నం చేస్తున్నట్లు తెలిపారు. ప్రజా సేవే లక్ష్యంగా సర్పంచ్ పదవికి పోటీ చేస్తున్నట్లు అనిత తన ప్రచారంలో ప్రజలకు వివరిస్తున్నారు. గతంలో ఎంపిటిసిగా పనిచేసినప్పటికీ అందరితో కలవిడిగా ఉంటూ సాదాసీదాగా ఉండే అనిత - వెంకట్ లు సింప్లిసిటీని గ్రామస్తులు ప్రశంసిస్తున్నారు. రాజకీయ నాయకులు అంటే పెద్ద హంగామా అంటూ చేయకుండా అందరితో ఉంటూ.. అందరిలో ఒకడిగా ఉంటున్న వారికి ఓటర్ల నుండి మంచి స్పందన లభిస్తుంది. ఎంపీటీసీగా గ్రామంలో అనేక పనులు చేసిన తాను సర్పంచ్ గా మరిన్ని పనులు చేసి గ్రామాభివృద్ధికి కృషి చేస్తానని ప్రజలకు వివరిస్తున్నారు. ప్రభుత్వ అండతో గ్రామానికి వచ్చే ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన వారికి అందించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, గ్రామంలోని పురాతన శివాలయాన్ని జీర్ణోదరణ చేయడమే కాకుండా గ్రామంలో మరిన్ని మంచి పనులు ప్రాధాన్యత క్రమంగా చేయడం జరుగుతుందని వివరిస్తుండడంతో ప్రజలు ఆమె పట్ల మరింత నమ్మకం పెంచుకుంటున్నారు. సర్పంచ్ అభ్యర్థిగా తన ఉంగరం గుర్తుకు ఓటు వేయాలని ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహిస్తుండడంతో ఆమె ప్రచారానికి ప్రజలు ఫిదా అవుతున్నారు. అనిత - వెంకట్ లు గ్రామ అభివృద్ధి కోసం అమలు కానీ హామీలు కాకుండా పూర్తి చేసే హామీలు ఇస్తుండడంతో అనిత గెలుపు ఖాయంగా కనిపిస్తుందని పలువురు ప్రజలు అంటున్నారు.

# ఎన్నికల సిబ్బంది ర్యాండమైజేషన్ పూర్తి

## - జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



మూడవ విడత జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణకు మూడవ ర్యాండమైజేషన్ విధానంలో ఎన్నికల సిబ్బంది కేటాయింపు పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలో ఈ ప్రక్రియ నిర్వహించారు. అనంతరం ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లపై లోకల్ బాడీస్ అడిషనల్ కలెక్టర్ బి. రాజ గౌడ్, ఎలక్షన్ జనరల్ అబ్జర్వర్ జి. రమేష్, జిల్లా అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల వారీగా రాండమైజేషన్లో పోలింగ్ సిబ్బందిని కేటాయించినట్లు పేర్కొన్నారు. ర్యాండమైజేషన్ లో పోలింగ్ అధికారులు 1306(పీవో- ప్రిసైడింగ్ ఆఫీసర్స్ ), ఇతర పోలింగ్ అధికారులు 1706 (ఏపివో )లను మూడవ విడత కొరకు కేటాయించినట్లు తెలిపారు. నియమించిన ఎన్నికల సిబ్బంది ఎలాంటి తప్పిదాలు జరగకుండా ఎన్నికల సంఘం నిబంధనల మేరకు పూర్తి నిష్పక్షపాతంగా ఎన్నికల విధులు నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించే 6 మండలాల్లో బ్యాలెట్ బాక్సులు, పోస్టల్ బ్యాలెట్ల తరలింపు, ఎన్నికల సంబంధించిన ఏర్పాట్లను జిల్లా నోడల్ అధికారులు మదన్మోహన్, రేవంత్ వివరించారు.






# గ్రామ అభివృద్ధికై ఓటేసి గెలిపించండి

## - సర్పంచ్ అభ్యర్థి మహాకళ ఉమ - శ్యామ్ సుందర్ రెడ్డి

**సూర్య, వీణవంక**

గ్రామ అభివృద్ధికై తనకు ఓటేసి భారీ మెజారిటీతో తన గుర్తు అయిన ఫుట్‌బాల్ కు ఓటు వేసి గెలిపించాలని వీణవంక మండలం కనపర్తి గ్రామ సర్పంచ్ అభ్యర్థి మహాకళ ఉమ శ్యామ్ సుందర్ రెడ్డి కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ప్రజలకు సేవ చేయడానికే పోటీకి దిగానని, తమ అమూల్యమైన ఓటును వేసి, అత్యధిక మెజార్టీతో గెలిపించాలని గ్రామస్తులను విజ్ఞప్తి చేశారు. ప్రజలు తమపై ఉంచిన నమ్మకంతో, వారి సహకారంతో సర్పంచ్ గా గెలిస్తే తాను గ్రామాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.




# అభివృద్ధి చేస్తా.... ఆదరించండి

**సూర్య, హుజురాబాద్:**

గ్రామ అభివృద్ధి కోసం అందరి సహకారం తీసుకుని సమన్వయంతో ముందుకెళుతూ గ్రామాభివృద్ధి చేస్తా... తనను ఆదరించండి అని సర్పంచ్ అభ్యర్థి కాసగోని నిరోషా అన్నారు. సోమవారం హుజురాబాద్ మండలం కాట్రపల్లి గ్రామంలో ఆమె ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. గతంలో సర్పంచ్ గా గ్రామాభివృద్ధి కోసం కృషి చేశానని, మరోసారి తనకు అవకాశం ఇస్తే మిగిలిపోయిన పనులతో పాటు మరింత అభివృద్ధి చేయడం బాధ్యతగా స్వీకరిస్తానని అన్నారు. మహిళగా తాను మీ అందరి ప్రోత్సాహంతో మరోసారి పోటీ చేస్తున్నానని అభివృద్ధి కోసం నన్ను ఆశీర్వదించాలని ఆమె కోరారు.

# గ్రామాభివృద్ధి ప్రధాన లక్ష్యం

## - గూటం సమ్మిరెడ్డి

**సూర్య, వీణవంక**




గ్రామ అభివృద్ధే నా ప్రధాన లక్ష్యం అని, అవకాశమిస్తే అభివృద్ధి చేసి చూపిస్తా అని గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ నర్సింగాపూర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి గూటం సమ్మిరెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా గూటం సమ్మిరెడ్డి మాట్లాడుతూ గ్రామ ప్రజల ఆశీస్సులతో విజయం సాధిస్తానని, ఊరులోని సమస్యలన్ని తనకు అనుభవం ఉన్నా వ్యక్తిగా తనను ఓటు వేసి గెలిపిస్తే గ్రామాన్ని మరింత అభివృద్ధి పథంలోకి తీసుకువెళ్తానని అన్నారు. ఆదర్శవంతమైన గ్రామంగా తీర్చిదిద్దుతానని, కత్తెర గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని గ్రామ ప్రజలకు పిలుపునిచ్చారు.

# ఎన్నికల సిబ్బంది ర్యాండమైజేషన్ పూర్తి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



జిల్లాలో మూడవ విడత గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి ర్యాండమైజేషన్ విధానంలో పోలింగ్ స్టేషన్ల వారీగా ఎన్నికల సిబ్బంది కేటాయింపు పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఈ ప్రక్రియ నిర్వహించారు. అనంతరం ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లపై జిల్లా పంచాయతీ అధికారి జగదీశ్వర్ తో సమీక్షించారు. గ్రామ పంచాయతీ మూడవ విడత ఎన్నికలు నిర్వహించే మండలాల్లో బ్యాలెట్ బాక్సులు, పోస్టల్ బ్యాలెట్ల తరలింపు, ఎన్నికల సంబంధించిన ఏర్పాట్లపై చర్చించారు.

# పరమపవిత్రం.. ధనుర్మాసం

**- మహా విష్ణువుకు ప్రీతికరం - నేటి నుండి ప్రారంభమవనున్న ధనుర్మాస ఉత్సవాలు**

**- సుప్రభాతానికి బదులుగా తిరుప్పావై - వైష్ణవ ఆలయాల్లో భక్తుల కిటకిట**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

ధనుర్మాసం శ్రీ మహావిష్ణువుకు ప్రీతికరం దివ్య ప్రార్థనకు సూర్యోదయానికి ముందే విష్ణువు ఆరాధనకు అత్యంత పవిత్రమైనదీ మాసం. సూర్యుడు ధనుస్సు నుంచి మకర రాశిలోకి ప్రవేశించే వరకూ అంటే భోగి పండుగ వరకు కొనసాగుతుందీ మాసం. ఈ సమయంలో అందరికీ గుర్తుకు వచ్చేది గోదాదేవి చేసిన తిరుప్పావై వ్రతం. ఈ వ్రతం వల్ల శ్రీ మహావిష్ణువు నిత్యం దీపారాధన వల్ల మహాలక్ష్మి కరుణా, కటాక్షలు సిద్ధిస్తాయని నమ్మకం. 16వ తేదీ నుండి ప్రారంభం కానున్న ఉత్సవాలు జనవరి 14వ తేదీ వరకు కొనసాగనుండగా, ఈ ధనుర్మాస ఉత్సవాలపై ప్రత్యేక కథనం. ధనుర్మాసం వచ్చిందంటే ఆలయాల్లో పండుగ వాతావరణం నెలకొంటుంది. కార్తీక, మాఘ, శ్రావణ మాసం ఇలా ఈ నెలలకు మాత్రమే ప్రాధాన్యత ఉన్నదని భావిస్తారు. కానీ, ధనుర్మాసానికి కూడా చాలా ప్రత్యేకత ఉన్నది. విష్ణు ఆలయాల్లో ఈ నెల 16వ తేదీన ధనుర్మాస ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఈ మాసమంతా ప్రత్యేక పూజలు కొనసాగుతుంటాయి. భక్తులు వేకువజామునే ఆలయాలకు వచ్చి, ప్రత్యేక పూజలు చేస్తున్నారు. భోగితో (14వ తేదీ) ఈ ఉత్సవాలు ముగియనున్నాయి. డిసెంబర్ 30వ తేదీన వైకుంఠ ఏకాదశి జనవరి 11 కూడారై ఉత్సవం , 14తేదీల్లో శ్రీ గోదారంగునాథుల కళ్యాణాన్ని నిర్వహిస్తున్నట్లు శ్రీ వేణుగోపాల స్వామి ఆలయ అర్చుకులు తెలిపారు. ఈ వేడుకతో ఈ మాసం ముగుస్తుందని పేర్కొన్నారు.

**గోదాదేవి కళ్యాణం**

ధనుర్మాసం పురస్కరి ంచుకొని ఆలయాల్లో ఆండాళ్ పూజ, తిరుప్పావై పఠనం, గోదాదేవి కళ్యాణం, విష్ణువుకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. విష్ణు చిత్తడి కుమార్తె గోదాదేవి.. మానవ మాత్రులకు కాకుండా శ్రీ రంగనాథుడినే వివాహం చేసుకుంటానని దీక్షకు చేపడుతుంది. ధనుర్మాసంలో వేకువజామునే లేచి నిత్యం విష్ణువుకు పద్యం (పాశురం



రూపంలో) రచించేది. అలా 30 పాశురాలను ఆ మాసంలో రచించి, వాటిని విష్ణువుకు అంకితం చేసింది. ఆమె భక్తికి మెచ్చిన విష్ణువు ప్రత్యక్షమై.. శ్రీరంగం రమ్మని అమెకు సూచిస్తాడు. ఈ విషయాన్ని తన తండ్రికి చెప్పడంతో, ఆయన గోదాదేవిని తీసుకొని శ్రీరంగం చేరుకుంటాడు. రంగనాథస్వామితో వివాహం జరిగినంతనే గోదాదేవి ఆయన పాదాల చెంత మోకరిల్లి స్వామిలో అంతర్లీన మైపోతుంది. అలా గోదా రంగనాథుల కళ్యాణం జరుగుతుంది. అప్పటి నుంచి విష్ణు ఆలయాల్లో ధనుర్మాసంలో శ్రీ గోదారంగనాథుల కళ్యాణాన్ని అంగరంగా వైభవంగా నిర్వహిస్తారు. వేడుక చూసిన వారికి సకల సౌభాగ్యాలు కలుగుతాయని ప్రతీతి. శ్రీ మహావిష్ణువును ఆరాధించేందుకు, ఆయన అనుగ్రహాన్ని పొందేందుకు ధనుర్మాసం విశిష్టమైనదిగా చెప్పబడుతుంది. జగిత్యాల జిల్లా కేంద్రంలోని శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో ధనుర్మాసం వెళ్లే రెండ్రోజుల ముందు శ్రీ గోదారంగనాథుల కళ్యాణాన్ని నిర్వహించి, స్వామివారి పల్లకీని ఊరేగిస్తారు.

**ఆలయాల్లో ప్రత్యేక పూజలు**

ధనుర్మాసాన్ని పురస్కరించుకొని ఆల యంలో అర్చకులు వెకువ జామున స్వామి వార్లకు అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నా రు. నెలపాటు సుప్రభాతానికి బదులు తిరుప్పావై పఠనం చేస్తూ, అర్థాన్ని, ధనుర్మాసం ప్రత్యేకత, విశిష్ఠతను భక్తుల కు వివరిస్తున్నారు. సూర్యుడు మకర రాశిలో ప్రవేసించే భోగి వరకు (సంక్రాంతి ముందు రోజు) ధనుర్మాసం కొనసాగుతుందని అర్చకులు తెలిపారు. విష్ణుమూర్తికి ప్రీతికరమైన దని అంటున్నారు. ధనుర్మాసమంతా గోదాదేవి (ఆండాళ్) మార్గళి వ్రతం పేరుతో విష్ణు వ్రతం చేపట్టి స్వామి వారిని కీర్తిస్తారు. భూదేవి అవతారమైన ఆండాళ్ తల్లి రచించిన దివ్య ప్రబంధమే తిరుప్పావై. ద్రావిడ భాషలో తిరు అంటే ప్రవిత్రమైన, పావై అంటే వత్రం అని అర్థం. ఈ మాసంలో వైష్ణవ ఆలయాలను సందర్శించి, ప్రత్యేక పూజలు చేయడం మంచిదని అర్చకులు చెబుతున్నారు. జనవరి 11, 14వ తేదీల్లో ఆలయాల్లో శ్రీ గోదారంగనాథుల కళ్యాణాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ అర్చుకులు తెలిపారు. వేకువ జామునే భక్తులు ఆలయాలకు చేరుకొని, స్వామివార్లకు ప్రత్యేక పూజలు చేస్తున్నారు. దీంతో ఆలయాలు కిటకిటలాడనున్నాయి.

## అలరించిన వెల్ బేబీ షో

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం సెంటినరీకాలనీ లోని డిస్పెన్సరీ నందు సింగరేణి ఉద్యోగుల కుటుంబాల చిన్నారులకు నిర్వహించిన వెల్ బేబీ షో పోటీలను రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పోటీలలో చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొనడం చాలా సంతోషకరమన్నారు. సింగరేణి ఉద్యోగుల కుటుంబాల కోసం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తున్న సింగరేణి సంస్థ ఉద్యోగుల కుటుంబాల చిన్నారులను ఆరోగ్యకరమైన వాతావరణంలో పెంచడాన్ని ప్రోత్సహిస్తూ ఇలాంటి కార్యక్రమాలను గత కొద్ది సంవత్సరాలుగా నిర్వహిస్తుందన్నారు. పిల్లలకు వారి చిన్నతనం నుంచే కుటుంబ బంధాలపై అవగాహన కల్పించాలని, క్రమశిక్షణతో పాటు మంచి అలవాట్లు నేర్పిస్తే భవిష్యత్తులో రాణిస్తారన్నారు. పిల్లల అల్లరిని, ఏడుపు ను తగ్గించడం కోసం తల్లిదండ్రులు సెల్ ఫోన్ ఇవ్వడం మంచి పద్ధతి కాదన్నారు. పిల్లలను ప్రకృతికి దగ్గరగా పెంచేలా చూడాలని సూచించారు. ఈ పోటీల్లో విజేతలుగా నిలిచిన చిన్నారులకు స్థానిక రాణి రుద్రమ దేవి క్రీడా ప్రాంగణం నందు ఈనెల 23న నిర్వహించనున్న సింగరేణి దినోత్సవ వేడుకల్లో బహుమతులు అందజేయబడునని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సేవా అధ్యక్షురాలు నరేంద్ర అలివేణి-సుధాకరరావు, గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు యం.రామచంద్ర రెడ్డి, కోట రవీందర్ రెడ్డి, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, డాక్టర్లు డా.కళ్యాణ్ చక్రవర్తి, శ్రీనివాస్, పద్మ, సేవా కార్యదర్శి ఉమాదేవి, సంయుక్త కార్యదర్శి అరుణ, తదితరులు పాల్గోన్నారు.



## భారత స్వాతంత్ర పోరాటంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ ది కీలకపాత్ర

**- రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ ఏసీఎస్ రాజు**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ వర్ధంతిని పురస్కరించుకొని జగిత్యాల పట్టణ కొత్త బస్టాండ్ లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహం వద్ద రెండు నిమిషాలు మౌనం పాటించి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ ఏసీఎస్ రాజు ప్రధాన కార్యదర్శి అక్కినపల్లి కాశీనాథం సమరసత వేదిక జిల్లా అధ్యక్షుడు చిట్ల గంగాధర్ మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ భారత స్వాతంత్ర పోరాటంలో కీలకపాత్ర పోషించాడని, స్వతంత్ర భారత దేశానికి మొట్టమొదటి ఉప ప్రధాని హెూం మంత్రిగా కూడా పనిచేశాడని, 560 కి పైగా స్వదేశీ సంస్థానాలను భారతదేశంలో విలీనం చేసి దేశ సమైక్యతకు కృషి చేశాడని నిజాం నిరంకుశ పరిపాలన నుండి హైదరాబాద్ సంస్థానానికి విముక్తి కూడా కల్పించాడని అతని సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధనకార్యదర్శి అక్కినపెల్లి కాశీ నాదం, చిట్లా గంగాధర్,బా.సు.స. కార్యదర్శి సింగం గంగాధర్, ఉపాధ్యక్షుడు వేముల పోచమల్లు, కొత్తకొండ బాలన్న, అనుమల భుజంగం, వేముల శంకర్, రాయికల్ రామచంద్రం, ఆర్ఎస్ఎస్ వీరన్న, ఎడమల వెంకట్ రెడ్డి, కె ఆర్ కృష్ణ, చిలుక రాజన్న, బొందుకూరి శ్రీనివాస్ తదిరులు పాల్గొన్నారు.

## 18వ జాతీయ మహాసభలు విజయవంతం చేయండి

**సూర్య, సెంటినరీ కాలనీ**



విశాఖపట్నంలో ఈ నెల 31వ తేదీ నుంచి జనవరి-04వ తేదీ వరకు జరిగే సిఐటియు 18వ జాతీయ మహాసభలు విజయవంతం చేయాలనీ ఆర్జీ-3 కార్యదర్శి దొమ్మటి కొమురయ్య పిలుపునిచ్చారు. సిఐటియు జాతీయ మహాసభలు విజయవంతం కావాలని కాంక్షిస్తూ జాతీయ పిలుపులో భాగంగా సోమవారం ఆర్జీ-3 లోని అన్ని గనుల్లో , కార్యకర్తల ఇండ్ల పైన, ఆఫీస్ దగ్గర జెండాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆర్జీ-3 కార్యదర్శి దొమ్మటి కొమురయ్య పాల్గొని మాట్లాడారు. ఈ మహాసభలలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు ముఖ్యంగా కేంద్ర బీజేపీ ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోడ్స్ అమలుకు ఆదేశాలు ఇచ్చిన దానికి నిరసనగా చర్చించడం జరుగుతుందని తెలిపారు. విశాల మైన పోరాటానికి అన్ని సంఘాలను, కార్మికులను ఐక్యం చేసి 4 లేబర్ కోడ్స్ రద్దు చేసి 29 కార్మిక చట్టాలను అమలు చేసే వరకు పోరాటానికి దేశవ్యాప్తంగా నిరవధిక సమ్మెకు సన్నద్ధం కావాలని, దానికి కార్మిక, కర్షక, రైతు కూలీ సంఘాలను ఏకం చేయడానికి సిఐటియు జాతీయ మహాసభలు వేదిక అవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈ.కుమార్, ఏం.వెంకటేశ్వర్లు, ఎండి. హమేద్ పాషా, కె.సత్తయ్య, ఎన్.తిరుపతి, ఎన్.రమణారెడ్డి, ఎండి.హాబీబ్ పాషా, వెంకటేష్, పి.శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగులు భద్రతపై ఏ మాత్రం అశ్రద్ధ వహించవద్దు

**-కన్వీనర్ సి.హెచ్. వెంకట రమణ**

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఉద్యోగులు భద్రతపై ఏ మాత్రం అశ్రద్ధ వహించవద్దని భద్రత తనిఖీ బృందం కన్వీనర్ సి. హెచ్.వెంకట రమణ సూచించారు. సింగరేణి సంస్థ వ్యాప్తంగా ఈ నెల 08వ తేదీ నుంచి 20వ తేదీ వరకు నిర్వహిస్తున్న 56వ వార్షిక భద్రతా పక్షోత్సవాలను పురస్కరించుకొని రామగుండం-3 ఏరియా లోని ఓసీపీ-2 ఉపరితల గనిలో భద్రతా తనిఖీ బృందం కన్వీనర్ సి. హెచ్. వెంకట రమణ, సభ్యులు పర్యటించారు. వారికి ముందుగా ప్రాజెక్టు అధికారులు, ఉద్యోగులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో తనిఖీ బృందం కన్వీనర్ సి. హెచ్.వెంకట రమణ మాట్లాడుతూ ఉద్యోగులు భద్రతపై ఏ మాత్రం అశ్రద్ధ వహించరాదని, అనుక్షణం అప్రమత్తతో ఉంటూ భద్రతతో విధులు నిర్వహిస్తూ ఉత్పత్తి లక్ష్యాలను సాధించుకోవాలని అన్నారు. గతంలో జరిగిన ప్రమాదాలు, సంఘటనలను దృష్టిలో ఉంచుకుని ఏ మాత్రం నిర్లక్ష్యం వహించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అందరం కలిసికట్టుగా పనిచేస్తూ సింగరేణి సంస్థను ప్రమాద రహిత సంస్థగా తీర్చిదిద్దాలని అన్నారు. తదుపరి రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు మాట్లాడుతూ ఉద్యోగులందరికి భద్రతపై అవగాహన కల్పించడం కోసం ప్రతి సంవత్సరం ఈ భద్రతా పక్షోత్సవాలను నిర్వహించడం జరుగుతుందని, అధికారులు, సూపర్వైజర్లు ఉద్యోగులకు భద్రత పట్ల మరింత అవగాహన కల్పించాలని కోరారు. అదే విధంగా ఈ వార్షిక భద్రతా పక్షోత్సవాల సందర్భంగా నిర్వహించిన వివిధ ట్రేడ్ టెస్టులలో విజేతలుగా నిలిచిన ఉద్యోగులకు బహుమతి ప్రధానం చేశారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు తనిఖీ బృందాన్ని, ఉద్యోగులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. తదనంతరం గని లోకి వెళ్లి పని స్థలాల్లో చేపడుతున్న భద్రతా చర్యలను పరిశీలించారు. వాటికి సంబంధించిన వివిధ రికార్డులను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో రామగుండం రీజియన్ సేఫ్టీ జనరల్ మేనేజర్ ఎస్.మధుసూదన్, గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు యం.రామచంద్ర రెడ్డి, కోట రవీందర్ రెడ్డి, అధికారుల సంఘం అధ్యక్షుడు కోల శ్రీనివాస్, ఎస్వోటు జిఎం యం.రామ్మోహన్, ప్రాజెక్ట్ ఆఫీసర్ జంగేటి రాజశేఖర్, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ జి.శంకర్, ప్రాజెక్ట్ ఇంజనీర్ చంద్రశేఖర్, మేనేజర్ కె.వి.రామారావు, సేఫ్టీ ఆఫీసర్ ఆసీఫ్ యాసిన్, తనిఖీ బృందం సభ్యులు కె.వెంకటేశ్వర రెడ్డి, ఎస్.ప్రవీణ్ కుమార్, ఎస్.నర్సింగరావు, ఏ.భాస్కర్ రావు, డాక్టర్ మహిపాల్, ఎం.సాంబయ్య, టి.సత్య కిరణ్, బి.వెంకట్రామ్, పిట్ సెక్రెటరీలు ఎం.సురేష్, ఆర్.మనోహర్, సేఫ్టీ కమిటీ సభ్యులు, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్లు, ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

# హామీలు మరిచిన కాంగ్రెస్ కు ఓటుతో గుణపాఠం చెప్పాలి

## - గ్రామాల అభివృద్ధి నా బాధ్యత - ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

**సూర్య, హుజురాబాద్**

ఎన్నికల ముందు ప్రజలను మభ్య పెట్టేందుకు అలవి కాని హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ గద్దెనెక్కిన తర్వాత ప్రజలను మోసం చేసిందని, మోసకారి కాంగ్రెస్ ను ఓటు ద్వారా ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని హుజురాబాద్ శాసన సభ్యులు పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా సోమవారం ఆయన మండలంలోని వెంకట్రావు పల్లి, చెల్పూర్, రాజపల్లి గ్రామాల్లో ఆయన పర్యటించి బిఆర్ఎస్ మద్దతుదారుల విజయం కోసం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎన్నికల ముందు చేసిన వాగ్దానాల్లో కాంగ్రెస్ పార్టీ ఒక్కదాన్ని కూడా అమలు చేయక ప్రజలను తీవ్రంగా మోసం చేసిందని అన్నారు. ప్రజలకు 420 హామీలు ఇచ్చి, 420లా వ్యవహరిస్తున్న వ్యక్తి రేవంత్ రెడ్డి



అని ఆయన అన్నారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో రైతుబంధు, రైతు బీమా, ఉచిత విద్యుత్ వంటి సంక్షేమ పథకాలతో రైతును రాజుగా చేసి, తెలంగాణను అభివృద్ధి దిశగా నడిపించారని ఆయన గుర్తు చేశారు. దేశానికి అన్నం పెట్టే స్థాయిలో తెలంగాణ రైతాంగాన్ని బలోపేతం చేసిన ఘనత కేసీఆర్ దేనని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలన్నింటిని నిలిపివేసి ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో కొనసాగుతున్న పథకాలన్ని బిఆర్ఎస్ హయాంలో ప్రారంభించినవేనని ఆయన స్పష్టం చేశారు. కళ్యాణ లక్ష్మి పథకంలో లక్ష 16 వేల రూపాయలతో పాటు తులం బంగారం ఇస్తామని హామీ ఇచ్చి రెండేళ్లు గడిచినా ఇప్పటి వరకు అమలు చేయలేదని అన్నారు. కాంగ్రెస్ పాలనలో యూరియా కోసం కూడా రైతులు క్యూలైన్లలో నిలబడాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. గ్రామాలలో బిఆర్ఎస్ మద్దతుతో సర్పంచ్‌ను గెలిపిస్తే మిగిలి ఉన్న అన్ని అభివృద్ధి పనులను పూర్తి చేయడం తన బాధ్యతగా తీసుకుంటానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సర్పంచిని సన్మానించిన జాడి బాల్ రెడ్డి

**సూర్య రామడుగు**



రామడుగు మండలం కొక్కరకుంట గ్రామ సర్పంచ్ సర్పంచిగా గెలుపొందిన జాడి శారద బుచ్చిబాబు లను నేతకాని రాష్ట్ర నాయకులు జాడి బాల రెడ్డి గొల్లె కిష్టయ్య గోదారి నరేష్ గొల్లి రాజు నాగుల వెంకటేష్ గౌడ్ దుర్గం శేఖర్ జాడి వంశీ తదితరులు శాలువా కప్పి ఘనంగాసన్మానిం చారు. అనంతరం జాడి బాలారెడ్డి మాట్లాడుతూ సర్పంచ్ గా పదవి చేపట్టిన తర్వాత గ్రామ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేయాలని అన్నారు. గ్రామంలోని అన్ని వర్గాల వారిని కలుపుకుని అభివృద్ధి వైపు అడుగులు వేయాలని అన్నారు. గ్రామంలో సుపరిపాలన అందించాలని ఇంకా ఉన్నతమైన పదవులు చేపట్టాలని తెలిపారు.

# నూతన పాలకవర్గ సభ్యుల ప్రత్యేక పూజలు

**-ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానన్న సర్పంచ్ మార్క రాజకుమార్ గౌడ్**

**-శాలువాలు కప్పి ఘనంగా సత్కరించిన ఆలయ చైర్మన్ గాజుల మహేందర్ దంపతులు**

**సూర్య చిగురుమామిడి**




చిగురుమామిడి మండలంలోని కొండాపూర్ గ్రామ కనకదుర్గమ్మ ఆలయంలో కొండాపూర్ నూతన పాలకవర్గ కమిటీ సభ్యులు ఆ గ్రామ సర్పంచ్ మార్క రాజ్ కుమార్ గౌడ్,ఉప సర్పంచ్ బింగి రాజేంద్రప్రసాద్,వార్డ్ సభ్యులు సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయానికి వచ్చిన సర్పంచ్, వార్డు సభ్యులకు ఆలయ చైర్మన్ గాజుల మహేందర్ దంపతులు ఘన స్వాగతం.ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం గాజుల మహేందర్ శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు.మార్క రాజకుమార్ గౌడ్ సర్పంచ్ గా విజయం సాధించాలని మహేందర్ అమ్మవారికి ముడుపు చెల్లించారు. అనంతరం ఆలయ చైర్మన్ మహేందర్ ఆలయ అభివృద్ధి విషయమై సర్పంచ్ దృష్టికి తీసుకెళ్లారు. రోడ్డు నుండి ఆలయం వరకు సిసి రోడ్డు నిర్మాణం,ఆలయం చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణానికి కృషి చేస్తానని సర్పంచ్,వార్డు సభ్యులు తెలిపారు.ఎంతో ఘన చరిత్ర కలిగిన పెరుమల్ల గుట్ట ఆంజనేయస్వామి ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు గుడాల ఉమా శ్రీనివాస్,కనగండ్ల సునీల్, శనిగరం రాజయ్య,బింగి మాధవి గణేష్,రెడ్డి అయిలయ్య, పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

**-చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

**-మనాల గ్రామ సర్పంచ్ బల్మూరి పాపారావు, ఉప సర్పంచ్, వార్డు మెంబర్లు కాంగ్రెస్ పార్టీలో చేరికల**

**సూర్య మల్యాల**



కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు మల్యాల మండలం మనాల గ్రామ సర్పంచ్ బల్మూరి పాపారావు, ఉప సర్పంచ్ ఎడపల్లి జమున సోమవారం గంగాధర ప్రజా కార్యాలయంలోఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సంక్షేమ పథకాలన అమలు చేయడంలో కాంగ్రెస్ పార్టీ ముందుంటుంది. ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేస్తోందని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామాల్లో అభివృద్ధి జరుగుతుందన్నారు. వర్గంలోని ప్రతి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని అన్నారు.

# రోడ్డు మీద కరెంట్ ముప్పు! గూడ్స్ వాహనాలకు ప్రాణభయం..

**- వేలాడుతున్న విద్యుత్ వైర్లు**

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండలంలోని ప్రధాన రహదారిపై విద్యుత్ వైర్లు ప్రమాదకరంగా వేలాడుతూ వాహనదారులను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. ముఖ్యంగా ఎత్తైన గూడ్స్ వాహనాలు, లారీలు, ట్రాక్టర్లు రాకపోకలు సాగించే సమయంలో ఎప్పుడైనా ప్రమాదం సంభవించే పరిస్థితి ఏర్పడింది.సెస్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఈ ప్రమాదకర పరిస్థితి నెలల తరబడి కొనసాగు తోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వైర్లు వాహనాలకు తగిలితే కరెంట్ షాక్‌తో ప్రాణనష్టం జరిగే ప్రమాదం ఉందని వాహనదారులు ఆందోళన చెందుతున్నారు.ఇప్పటికైనా సంబంధిత సెస్ అధికారులు స్పందించి తక్షణమే చర్యలు తీసుకుని విద్యుత్ తీగలను సరిచేయాలని, ప్రజల ప్రాణాలను కాపాడాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు

# నూతన సర్పంచులను సన్మానించిన ఆర్జీ-3 జి ఎం

**సూర్య, సెంటినరీ కాలనీ**



సెంటినరీకాలనీ జిఎం కార్యాలయంలో సోమవారం నూతన సర్పంచులను ఆర్జీ-3 జిఎం నరేంద్ర సుధాకరరావు సన్మానించారు. సర్పంచ్ లు పల్లె ప్రతిమ-పివిరావు (రత్నాపూర్), చిందం మహేష్ (పన్నూరు), వనం రామచందర్ రావు ( లద్నాపూర్), కొండవేన దివ్య-సుధాకర్ (నాగేపల్లి), పోలుదాసరి వనిత-సాయి కుమార్ ( జూలపల్లి), పెయ్యాల సంధ్య-సురేష్ (అక్కేపల్లి), పుల్లెల భాగ్యలక్ష్మి-కొమురయ్య (రాజాపూర్) లను సన్మానించి పూల బోకే అందించారు. ప్రతి సర్పంచ్ గ్రామాల అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం మొలంగూర్ రామ్మోహన్, ఏజీఎం, డీజీఎంలు పార్థరెడ్డి రాజిరెడ్డి (ఎన్విరాన్మెంట్), బీటీ మురళీకృష్ణ (ఐఈడీ), బి.సుదర్శనం (పర్సనల్), కనవేన ఐలయ్య, ఆకుల శ్యామల (ఎస్టేట్), వడ్లకొండ సునీల్ ప్రసాద్ (పర్సనల్), పాల్గొన్నారు.

# అట్టహాసంగా అయ్యప్ప పడిపూజ

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం రత్నాపూర్(బేగంపేట ఎక్స్ రోడ్డు) లో ఆదివారం రాత్రి అట్టహాసంగా అయ్యప్ప పడిపూజ నిర్వహించారు. దొంతుల సాయి కృష్ణ, హరికృష్ణ, బాలకృష్ణ అన్నదమ్ములు తమ ఇంట్లో పడిపూజ నిర్వహించారు. అయ్యప్ప పడి పూజ అంటే అయ్యప్ప స్వామికి భక్తులు, ముఖ్యంగా మాల ధారణ చేసినవారు చేసే ఒక ప్రత్యేకమైన, అత్యంత పవిత్రమైన పూజ. ఇందులో 18 మెట్లకు పూజ చేసి, అభిషేకాలు, నైవేద్యాలు, భజనలతో స్వామిని ఆరాధించారు. ఇది శబరిమల 18 మెట్ల ఆధ్యాత్మికతను సూచిస్తుంది. మంథనికి చెందిన భద్రయ్య గురుస్వామి తో పడిపూజ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భారీగా భక్తులు పాల్గొన్నారు.



# భూపాలపల్లి లో పర్యటించిన చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన రిటైర్డ్ పోలీసు ఉన్నతాధికారి పసుల బాలరాజు భూపాలపల్లి లో పర్యటించారు. భూపాలపల్లి జీఎం ఏనుగు రాజేశ్వర్ రెడ్డి వారికీ స్వాగతం పలికి శాలువాతో సన్మానించి పూల మొక్క అందచేశారు. ఈ సందర్భంగా ఏరియా ఎస్ అండ్ పిసి ఆఫీస్ లో ఏరియా సెక్యూరిటీ గార్డ్స్, ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్స్, ఫిమేల్ సెక్యూరిటీ గార్డ్స్ ను పరిచయం చేసుకున్నారు. సెక్యూరిటీ గార్డ్స్ యొక్క మంచి చెడులను అడిగి తెలుసుకున్నారు. ఈ యొక్క కార్యక్రమంలో ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ మురళీమోహన్, సీనియర్ ఇన్స్పెక్టర్ జంగ లక్ష్మీరాజ్యం, జమేదార్ డి.దేవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచ్ శ్రీనివాస్ కు మాతృవియోగం

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ మేజర్ గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ ప్రతాప శ్రీనివాస్ తల్లి ప్రతాప లక్ష్మి అనారోగ్యంతో సోమవారం రాత్రి మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ప్రతాప శ్రీనివాస్ తండ్రి ప్రతాప చాందయ్య హుజురాబాద్ గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ గా సుదీర్ఘంగా పనిచేశాడు. శ్రీనివాస్ సైతం సర్పంచ్ గా పనిచేశాడు. కాగా ప్రతాప లక్ష్మీ మృతి పట్ల ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, మాజీ ఎంపీ కెప్టెన్ లక్ష్మీకాంతరావు, మాజీ ఎమ్మెల్యే వి సతీష్ బాబు, కాంగ్రెస్ ఇంచార్జి ఒడితల ప్రణవ్, వివిధ పార్టీల నాయకులు సంతాపం వ్యక్తం చేశారు.

# అభివృద్ధిని విస్మరించిన ప్రభుత్వం

## - మల్కాజ్ గిరి ఎంపి ఈటల

**సూర్య, వీణవంక**

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు అయినా అభివృద్ధి చేయలేదని మల్కాజ్ గిరి ఎంపి ఈటల రాజేందర్ విమర్శించారు. సర్పంచుల ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం వీణవంక మండలంలోని బిజెపి బలపరిచిన గ్రామాల అభ్యర్థులైన పోతిరెడ్డి పల్లిలో పానుగంటి దిలీప్, బేతిగల్ లో చొప్పరి సారయ్య భార్య కు, కొండపాకలో ఈదునూరి కుమార్, హిమ్మత్ నగర్ లో వెంకన్న, నర్సింహుల పల్లి లో వెంకట స్వామి, బ్రాహ్మణ పల్లి లో ముడికే కుమార్ కు మద్దతుగా ఈటల ప్రచారం నిర్వహించగా గ్రామస్తులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాల



కాలంలో ఆరు గ్యారెంటీల అమలులో విఫలమైందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దగ్గర డబ్బులు లేవని చెబుతూ... ఔట్ సోర్సింగ్, కాంట్రాక్టింగ్ ఉద్యోగులకు జీతాలు ఇవ్వకుండా కాలం ఎల్లదీస్తున్న ప్రభుత్వం అభివృద్ధి ఎలా చేస్తుందని అన్నారు. బేతిగల్ లో, నర్సింహుల పల్లి లో సారయ్య, వెంకట స్వామి లు నాతో తెలంగాణ ఉద్యమములో పాల్గొన్న బిడ్డలు ఏనాడు కూడా కదలకుండా నా వెంటే నడిచిన వారని, 25 ఏళ్లు నా గెలుపులో భాగస్వామ్యమైన వీరిని గెలిపించడానికి వచ్చానని అన్నారు. గ్రామాల్లో విద్య, వైద్యం, గ్రామ అభివృద్ధి పనులు ఏమున్నా బరిలో అభ్యర్థులకు తోడుగా ఉండి మీకు చేయిస్తానని మాట ఇవ్వడానికి వచ్చానని తెలిపారు. బరిలో ఉన్న అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జి మాడ గౌతం రెడ్డి, నేతలు తిప్పని సమ్మయ్య, ఉడుత మహేందర్, మొండయ్య, బలవేని శ్రీనివాస్, సంపత్ రావు తో పాటు వివిధ గ్రామాల నేతలు పాల్గొన్నారు.

# ఎన్నికలు జరిగే 5 మండలాలలో నిషేధాజ్ఞలు...

## - 5 గురు అంతకంటే ఎక్కువ మంది గుమికూడటంపై నిషేధం

**సూర్య, జమ్మికుంట**



కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో డిసెంబర్ 17, 2025న బుధవారంనాడు జరగనున్న మూడవదశ గ్రామ పంచాయతీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని, శాంతిభద్రతల పరిరక్షణ మరియు ఎన్నికల ప్రశాంత నిర్వహణ కోసం కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత(BNSS) లోని సెక్షన్ 163 కింద నిషేధాజ్ఞలను విధిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. కరీంనగర్ కమిషనరేట్ పరిధిలోని వీణవంక , ఇల్లందకుంట, జమ్మికుంట, హుజురాబాద్ మరియు వి. సైదాపూర్ ఐదు మండలాల పరిధిలో ఈ ఉత్తర్వులు అమలులో ఉంటాయి. ఈ మండలాల పరిధిలో ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది గుమికూడటం లేదా సమావేశం కావడం పూర్తిగా నిషేధించబడింది. ఈ ఉత్తర్వులు 15 సోమవారం సాయంత్రం 5:00 గంటల నుండి ఎన్నికలు జరిగే 17 వ తేది బుధవారం రాత్రి 11:59 గంటల వరకు అమలులో ఉంటాయి. ఈ ఉత్తర్వులను ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం హెచ్చరించారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.



# రామగుండం కోల్ మైన్ ప్రజాభిప్రాయ సేకరణలో పాల్గొని సహకరించండి

## - ఎలాంటి అపోహలు వద్దు - సమస్యలు నేరుగా తెలియజేయండి

## - ఆర్జీ-3 జీఎం నరేంద్ర సుధాకరరావు

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగుండం కోల్ మైన్ (ఆర్జీ కోల్ మైన్) ఏర్పాటుకు జరిగే ప్రజాభిప్రాయ సేకరణ లో పాల్గొని సహకరించాలని ఆర్జీ-3 జీఎం నరేంద్ర సుధాకరరావు కోరారు. సెంటినరీ కాలనీ జీఎం కార్యాలయంలో సోమవారం నూతనంగా ఎంపికైన ప్రభావిత గ్రామాల సర్పంచులతో ఆయన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ నెల 19వ తేదీన సెంటినరీకాలనీ మంథని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో జరిగే పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ గురించి పూర్తిగా వివరించారు. రామగుండం కోల్ మైన్ కు ఎలాంటి గ్రామాలను తొలగించ చరని, ఒక్క రాజాపూర్ గ్రామాన్ని మాత్రమే తీసుకుంటారు. ఈ మెగా మైన్ ప్రాజెక్టు విస్తీర్ణం 4326 హెక్టార్లుగా నిర్ణయించారు. ప్రస్తుతం సింగరేణి చేతిలో 3266.88 హెక్టార్ల భూమి (అటవీ భూమి 397.9 హెక్టార్లు అటవీ ఇతర భూమి 2868.98 హెక్టర్లు) ఉంది. 1059.2 హెక్టార్ల భూమి ( అటవీ భూమి 305.33 హెక్టార్లు ం అటవియేతర భూమి 753.87



హెక్టర్లు) సేకరించవలసి ఉంది. దీనికోసం రాజాపూర్, వకీల్ పల్లి తదితర ప్రాంతాల నుంచి భూమి సేకరిస్తారు. రామగుండం కోల్ మైన్ కింద పలు ఓపెన్ కాస్ట్ లు, అండర్ గ్రౌండ్ ల సముదాయంతో ఈ మెగా మైన్ ఏర్పడుతుంది. ఆర్జీ-3 పరిధిలో ఓసీపీ-1 ఎక్స్టెన్షన్ ఫేస్-2, ఓసీపీ-2 ఎక్స్టెన్షన్ ప్రాజెక్ట్, అడ్రియాల షాఫ్ట్ అండర్ గ్రౌండ్ కోల్ మైన్ ఎక్స్ టెన్షన్ గని, వకీల్ పల్లి గని, మూసివేయబడిన 10 ఇంక్లైన్ గనులతో ఈ మెగా మైన్ ఏర్పడుతుంది. దీనిలో జీడీకే-10వ గని, వకీల్ పల్లి మైన్ లను ఓపెన్ కాస్ట్ లుగా మార్చుతారు. రామగుండం కోల్ మైన్ ప్రాజెక్టు వ్యయం రూ. 2194.05 కోట్లగా నిర్ణయించారు. ఈ మెగా మైన్ బొగ్గు సామర్థ్యం ప్రతి సంవత్సరానికి 13.74 మిలియన్ టన్నులు కాగా, ప్రతి ఏటా 21 మిలియన్ టన్నులకు పెంచాలని నిర్ణయించారు. సుమారు 600 మిలియన్ టన్నులు నిల్వలు ఉండగా, 30 సంవత్సరాల వరకు బొగ్గు ఉత్పత్తి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు పల్లె ప్రతిమపివిరావు (రత్నాపూర్), చింతం మహేష్ (పన్నూరు), , వనం రామచందర్ రావు ( లద్నాపూర్), కొండ వేన దివ్యసుధాకర్ (నాగేపల్లి), పోలు దాసరి వనితసాయికుమార్ ( జూలపల్లి), పెయ్యాల సంధ్యసురేష్ (అక్కేపల్లి), పుల్లెల భాగ్యలక్ష్మి కొమురయ్య (రాజాపూర్) తోపాటు ఎస్ఓటు జీఎం మొలంగూర్ రాఘోహన్, ఏజీఎం, డీజీఎంలు పార్థరెడ్డి రాజిరెడ్డి ( ఎన్విరాన్మెంట్), బీటీ మురళీకృష్ణ (ఐఈడీ), బి సుదర్శనం (పర్సనల్), కనవేన ఐలయ్య, ఆకుల శ్యామల (ఎస్టేట్), వద్దకొండ సునీల్ ప్రసాద్ (పర్సనల్) తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్వర్యంలో ఈ నెల 20న అయ్యప్ప స్వామి తెప్పోత్సవం

## - తెప్పోత్సవ కమిటీ చైర్మన్ డి. సంపత్

**సూర్య, కరీంనగర్**

గత 15 సంవత్సరాలుగా తెప్పోత్సవ కమిటీ చైర్మన్ డి. సంపత్ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి తెప్పోత్సవ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నామని కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సంవత్సరం కూడా ఈ నెల 20వ తేదీన తెప్పోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడనుందని వెల్లడించారు. ఈ సందర్భంగా మధ్యాహ్నం 1.00 గంటలకు అయ్యప్ప స్వాములకు, భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించబడుతుందని, రాత్రి 9.15 గంటలకు అల్పాహారం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అయ్యప్ప స్వాములు, భక్తులు కుటుంబ సమేతంగా హాజరై అయ్యప్ప స్వామి తీర్థ ప్రసాదాలు స్వీకరించి స్వామి కృపకు పాత్రులు కావాలని కమిటీ కోరింది. ఈ తెప్పోత్సవంలో ముఖ్య ఆకర్షణగా సాయంత్రం 7.15 గంటలకు గోమాతతో కలిసి అయ్యప్ప స్వామి దేవాలయం చుట్టూ ప్రదక్షిణ నిర్వహించబడుతుందని, అనంతరం అయ్యప్ప స్వాములు మరియు మహిళలచే గోమాతకు మహారతి ఇవ్వబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం డి. సంపత్ తెప్పోత్సవ కమిటీ చైర్మన్ ఆధ్వర్యంలో జరుగుతుందని, ఇందులో పాదయాత్ర గురుస్వామి గడప నాగరాజు, రుద్రాక్ష కృష్ణ గురుస్వామి, బండారి శ్రావణ్ స్వామి, శ్రీకర్ స్వామి, అనిల్ స్వామి, రంజిత్ స్వామి, రఘురాం రెడ్డి స్వామి, రోమాల రమేష్ గురుస్వామి, రాహుల్ స్వామి, కార్తీక్ స్వామి, బొల్లు నరేందర్ స్వామి, దిలీప్ స్వామి, జి.ఎస్. ఆనంద్ స్వామి, పల్లె నారాయణ గురుస్వామి తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి వైపు కాంగ్రెస్....

## - బెదిరింపుల వైపు బిఆర్ఎస్... - కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించి... అభివృద్ధికి సహకరించండి

## - ఎన్నికల ప్రచారంలో ప్రణవ్

**సూర్య, వీణవంక**

అభివృద్ధి వైపు కాంగ్రెస్ మునుముందుకు నడుస్తుందని, ఈనెల 17న జరిగే మూడవ విడత సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని, తద్వారా గ్రామాల అభివృద్ధికి తాము మరింత తోడ్పడతామని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. సోమవారం వీణవంక మండలంలోని హిమ్మత్ నగర్ గ్రామంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని మహిళలు, గ్రామస్థులు బాణాసంచాతో, డప్పు చప్పుళ్ళతో, మంగళ హారతులతో పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ...



పదేళ్ళ అధికారంలో ఉండి గ్రామాల్లోని సమస్యలను పరిష్కరించకుండా ఎన్నికలు రాగానే అభివృద్ధి గురించి బిఆర్ఎస్ పార్టీ మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందని, బెదిరింపు రాజకీయాలు చేయడం తప్ప, కౌశిక్ రెడ్డి నియోజకవర్గానికి చేసింది ఏం లేదని, కార్యకర్తలపై బెదిరింపులకు పాల్పడితే చూస్తూ ఊరుకోమని అండగా నేనున్నా అని తెలిపారు. ఈ ప్రాంతంలో ఒక్కసారి ఓడిపోతే వెంటనే పక్క ప్రాంతానికి వెళ్ళిన నాయకుడు మనకు అవసరమా అని ప్రశ్నించారు...? 2 ఏళ్లలో తట్టెడు మట్టి తీయని కౌశిక్ రెడ్డి రాబోయే మూడేళ్లలో ఏం చేస్తాడని, కౌశిక్ రెడ్డికే దిక్కు లేదు అలాంటప్పుడు బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపిస్తే ఏం ఉపయోగం ఉంటుందని, ఊరికి మంచి చేసే నాయకులను ఎన్నుకోవాలని, అప్పుడే ఊరు అభివృద్ధి జరుగుతుందని అన్నారు. బుధవారం పెద్ద ఎత్తున ఓటింగ్ లో పాల్గొని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి వైఖరిని నిరసిస్తూ ఆందోళన

**సూర్య, వీణవంక**

వీణవంక మండలంలోని నర్సింగాపూర్ గ్రామంలో సర్పంచ్ ఎన్నికల సందర్భంగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసే అభ్యర్థి కుమారుడితో పాటు వ్యక్తి గతంగా తనపై నిరాధారణ ఆరోపణలు చేసిన ఎమ్మెల్యే పై చర్యలు తీసుకోవాలంటూ మాజీ సర్పంచ్ తిరుపతి రెడ్డి రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేశారు. వీణవంక మండలం నర్సింగాపూర్ గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా కౌశిక్ రెడ్డి తిరుపతి రెడ్డికి ఇల్లు కట్టించానని, తన ద్వారా లబ్ది పొంది తనను మోసం చేశాడంటూ ఆరోపణలు చేయడం సరైనది కాదని, రాజకీయం చేసేందుకే మాపై ఆరోపణలు చేస్తున్నారంటూ తిరుపతి రెడ్డి కుటుంబ సభ్యులు మీడియా ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పై తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. స్థానిక ఎస్ఐ ఆవుల తిరుపతి సంఘటనా స్థలానికి చేరుకొని పూర్తి ఆధారాలు సేకరించిన అనంతరం విచారణ చేసి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# కౌశిక్ రెడ్డికి మతి భ్రమించింది...

## - హత్యారాజకీయాలు చేస్తే ప్రజలే బుద్ధి చెబుతారు - ఎమ్మెల్యే కవ్వంపల్లి



**సూర్య, వీణవంక**

వీణవంక మండలం నర్సింగాపూర్ గ్రామంలో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. గ్రామంలో చోటుచేసుకున్న పరిణామాలపై మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ తీవ్ర స్థాయిలో స్పందించారు. హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి మతి భ్రమించిందని, అందుకే వ్యక్తిగత దూషణలకు, బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆయన మండిపడ్డారు. సోమవారం నర్సింగా పూర్ గ్రామంలో బిఆర్ఎస్ అభ్యర్థికి మద్దతుగా జరిగిన ప్రచార సభలో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన పరోక్షంగా అదే గ్రామానికి చెందిన కాంగ్రెస్ మాజీ సర్పంచ్ గంగాడి తిరుపతి రెడ్డిని ఉద్దేశించి సంచలన వ్యాఖ్యలు చేశారు. "పార్టీ డబ్బులతో ఇల్లు నిర్మించు కున్నాడు" అని ఆరోపించడమే కాకుండా, "అంతు చూస్తా" అంటూ హెచ్చరించినట్లు సమాచారం. ఈ ఘటనపై స్పందించిన మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జీ వొడితల ప్రణవ్ లు మీడియా సమావేశంలో మాట్లాడుతూ కౌశిక్ రెడ్డి తీరును ఎండగట్టారు. రాజకీయాల్లో ఎదుటి పార్టీ వైఫల్యాలు, ప్రభుత్వ విధానాలపై మాట్లాడి ఓట్లు అడగాలే తప్ప, వ్యక్తిగతంగా దూషించడం, అంతు చూస్తానంటూ బెదిరించడం సరికాదని హితవు పలికారు. హత్యలకు పాల్పడే వారిని పక్కన పెట్టుకొని, ధైర్యంగా అంతు చూస్తానని మాట్లాడడం కౌశిక్ రెడ్డి నైజాన్ని బయటపెడుతోందని విమర్శిం చారు. నియోజకవర్గ అభివృద్ధి గురించి మాట్లాడడం చేతకాక, ఇలాంటి బెదిరింపులకు దిగితే ప్రజలే రాజకీయంగా నీ అంతు చూస్తారని హెచ్చరించారు. ఒకవైపు పేదల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం, మరోవైపు రైతుల బిడ్డలు ఉన్నారని... ఇంకోవైపు హత్యలు, బెదిరింపులకు పాల్పడే వారు ఉన్నారని ప్రజలు గమనించాలని కోరారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలు విజ్ఞతతో ఆలోచించి ఓటు వేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రఘుపాల్ రెడ్డి, గంగాడి తిరుపతి రెడ్డి, గంగాడి రాజిరెడ్డి, కొమ్మిడి రాకేష్ రెడ్డి, సాహెబ్ హుస్సేన్, శ్రీపతి రెడ్డి, సబ్బని శ్రీనివాస్, సింగిరెడ్డి, ఎల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సీఐటీయూ జండా పండుగ వేడుకలు



**సూర్య, జమ్మికుంట**

డిసెంబర్ 31 నుండి విశాఖపట్నంలో జరిగే అఖిల భారత మహాసభలను జయప్రదం చేయా లని, దానిలో భాగంగా సీఐటీయూ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్ జమ్మికుంట ఫర్టిలైజర్ లైన్ హమాలి అడ్డ వద్ద సీఐటీయూ జెండా ఆవిష్కరణ చేశారు. అయన మాట్లాడుతు 1970లొ సిఐటియు ఏర్ప డిన నాటి నుండి కార్మికులు, ఉద్యోగుల, హక్కుల కోసం, నిరంతరం ఐక్య పోరాటాలు నిర్వహిస్తూ అనేక హక్కులు సాధించి పెట్టిందని, జాతీయ ఐక్యత సమగ్రత ప్రజాస్వామ్య హక్కుల కోసం సార్వ బహుమదికారం,సమగ్రత మరియు ప్రజా స్వామ్య హక్కుల కోసం సీఐటీయూ పోరాడు తుందాన్నారు. కేంద్రంలోని బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ తీసుకొచ్చిందని వీటివల్ల కార్మికులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని లేబర్ కోడ్లను వెంటనే ఉపసంహరించుకోవాలని, కార్మికులందరికీ కనీస వేతనం 26 వేల రూపా యలు అమలు చేయాలని, ప్రతి కార్మికుడికి పదివేల రూపాయల పెన్షన్ అందించాలని, పి ఎఫ్, ఇ ఎస్ ఐ ప్రమాద బీమా సౌకర్యాలు కల్పించాలని, రానున్న రోజులలో పెద్ద ఎత్తున కార్మిక వర్గాన్ని కలుపుకొని పోరాటాలకు సన్నద్ధమవుతామని తెలిపారు. మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి దేశంలో కార్మిక వర్గం యువత ఉపాధి తగ్గిపోయి, కనీస వేతనాలు అందక, ఉద్యోగ భద్రత లేక, చిన్న చిన్న పరిశ్రమలు మూతబడి, లక్షలాది మంది కార్మికుల ఉపాధి పోయిందని, ప్రజల కొనుగోలు శక్తి పడిపోయి, సమాజంలో ఆర్థిక అసమానతలు పెరిగినాయని, కోటీశ్వరులు శ తకోటీశ్వర్లుగా, ధనవంతులు మరింత ధనవంతులుగా, పేదవారు మరింత పేదరికంలోకి నెట్టపడుతున్నారని, ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్, జక్కుల రమేష్, హమాల్ యూనియన్ అధ్యక్షులు రావుల ఓదెలు, కార్మికులు క్రాంతి, రవి,శంకర్ పోచయ్య, సుభాష్,కరుణాకర్ బాలు పాల్గొన్నారు.

## ఏఐసిసి అధ్యక్షుడిని కలిసిన సంగీతం

**సూర్య, రాజన్న సిరిసిల్ల.**

అఖిల భారత కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గేను రాజన్న సిరిసిల్ల జిల్లా డిసిసి అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ ఢిల్లీలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఆదివారం ఓట్ చోర్,గద్దె చోడ్ నినాదంతో దేశ రాజ ధాని ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్య క్రమం చేపట్టారు. నిరసన కార్యక్రమానికి తెలంగాణ నుంచి ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డితో పాటు టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మంత్రు లు, ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ల చైర్మన్లు, కాంగ్రెస్ పార్టీ వివిధ జిల్లాల అధ్య క్షులు, సీనియర్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమా నంతరం ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గేను రాజన్న సిరిసిల్ల జిల్లా డిసిసి అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ కలిసి చేనేత అల్లికతో తయారుచేసిన ఖర్గే చిత్రపటాన్ని అందించారు. ఈ సందర్భంగా పార్టీ పటిష్టతకు కృషి చేయాలని ఖర్గే కోరినట్లు డిసిసి అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ తెలిపారు. తెలంగాణలో ప్రజాపాలనను క్షేత్రస్థాయిలో ప్రచారం చేయాలని సూచించి నట్లు వెల్లడించారు.

## నూతన ఎన్నికైన ముదిరాజు సర్పంచులకు ఘన సన్మానం

**సూర్య, కోనరావుపేట**

స్థానిక ఎన్నికల్లో గెలుపొందిన ముదిరాజ్ సర్పంచ్,వార్డు సభ్యులను మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు కీసరి శ్రీనివాస్ సోమవారం ఘనం గా సన్మానించారు.సర్పంచ్‌గా కోనరావుపేట మండల కేంద్రంలో కాశీరామ్, శివంగలపల్లెలో అంబటి చైతన్య-శేఖర్,కొండాపూర్‌లో వంకాయల గౌతమి-ప్రశాంత్, మల్కపేటలో బోయిని దేవరాజు,పల్లి మక్త జిన్నా అనూష-అనిల్, ఉపసర్పంచ్‌లుగా మానుక సత్యం, జెట్టి హన్మండ్లు, చీకటి మధు, చింతల పరశురాములు ఎన్నికల్లో విజయం సాధించారు.ఈ కార్యక్రమంలో మండల ముదిరాజ్ సంఘం ఉపాధ్యక్షులు కొలకని నాగరాజు,ప్రధాన కార్య దర్శి దుండిగల కిషన్,క్యాషియర్ జెట్టి లక్ష్మణ్, మత్స్య పారిశ్రామిక శాఖ జిల్లా ఉపాధ్యక్షులు శేఖర్,మహిళలు పాల్గొన్నారు.

## సిఐటియు మహాసభను విజయవంతం చేద్దాం

**- జిల్లా కార్యదర్శి కోడం రమణ**

**సూర్య, సిరిసిల్ల టౌన్**

కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్‌లను వ్యతిరేకిస్తూ రాబోయే రోజుల్లో కార్మిక వర్గ పోరాటానికి సిద్ధం కావాలంటూ డిసెంబర్ 15 సోమవారం రోజున ప్రతి సిఐటియు నాయకులు, కార్యకర్తలు వారి ఇంటిపై,కార్యాలయాల వద్ద సిఐటియు జెండాలను ఎగురవేయాలనే సిఐటియు అఖిలభారత,రాష్ట్ర కమిటీల పిలుపు మేరకు సోమవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని అమృతలాల్ శుక్లా కార్మిక భవన్ వద్ద సిఐటియు సీనియర్ నాయకులు తన్నీరు లక్షిరాజం చేతుల మీదుగా జెండా ఎగరవేశారు.అనంతరం కోడం రమణ మాట్లాడుతూ కార్మిక వర్గ హక్కులకై, సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతున్న కార్మిక వారధి సిఐటియు అఖిలభారత 18వ మహాసభ లు ఈనెల 31 నుంచి జనవరి 4 వరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విశాఖపట్నంలో నిర్వహించడం జరుగుతుందని ఇట్టి మహాసభలు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్ర మంలో సిఐటియు జిల్లా నాయకులు సూరం పద్మ,అన్నల్దాస్ గణేష్,దాసరి రూప,బెజుగం సురేష్,జిందం కమలాకర్,సుల్తాన్ నర్సయ్య,గడ్డం రాజశేఖర్, బింగి సంపత్,సూరం వీరేశం తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ సిబ్బందికి తిరుగు ప్రయాణ సౌకర్యం కల్పించాలి

**సూర్య, జగిత్యాల అర్బన్**

గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగం గా విధులు నిర్వర్తిస్తున్న పోలింగ్ సిబ్బందికి తిరిగి ప్రయాణ సౌకర్యం కల్పించాలని స్టేట్ టీచర్స్ యూని యన్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన, కార్యదర్శులు బైరం హరి కిరణ్, పాలెపు శివరామకృష్ణలు స్థానిక సంస్థల అతను అదనపు కలెక్టర్ బి.రాజ గౌడ్‌ను కోరారు.

## అటవీ ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- చిరుత సంచారంతో భయందోళనలో స్థానికులు**

**- నర్మాల, గోరంటాలలో అవగాహన కల్పించిన సిరిసిల్ల ఫారెస్ట్ రేంజ్ అధికారి శ్రీహరి ప్రసాద్**

**సూర్య, గంభీరావుపేట**

అటవీ ప్రాంత ప్రజలు రైతులు అప్రమత్తంగా ఉండాలని సిరిసిల్ల ఫారెస్ట్ రేంజ్ అధికారి శ్రీహరి ప్రసాద్ అన్నారు. ఇటీవల కామారెడ్డి జిల్లా దోమ కొండ మండలం అంబర్ పేట గ్రామంలో చిరుత పులి దాడిలో లేగ దూడ లు మృతి చెందడంతో జిల్లా సరిహద్దు ఆటవి గ్రామాలైన గంభీరావుపేట మండలం గోరంటల, నర్మాల గ్రామాలలో ఫారెస్ట్ అధికారులు ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అటవీ ప్రాంతం దగ్గర గల ప్రజలు రైతులు అప్రమత్తంగా ఉండాలని, రాత్రి వేళ ల్లో రైతులు ఒంటరిగా వెళ్లకూడదని,పశువులను అటవీ ప్రాంతానికి దూరం గా ఉంచాలని అన్నారు. గతంలో అటవీ సరిహద్దు ప్రాంతాలైన గోరంటాల నాగంపేట ముస్తఫానగర్ గ్రామాలలో పశువులపై చిరుత దాడి చేసిందని దీంతో పశువులు మృతి చెందాయని, చిరుత పులి ఆనవాళ్లు కనిపించిన వెంటనే అటవీశాఖ సిబ్బందికి తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో అటవీ క్షేత్రాధికారిని ఎస్.అంజలి, బీట్ అధికారి రమేష్, బేస్ క్యాంపు సిబ్బంది లింగం రాజు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ హయాంలోనే అభివృద్ధి

**- కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలి**

**- టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి కటకం మృత్యుంజయం, డిసిసి అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్**

**సూర్య, గంభీరావుపేట**

కాంగ్రెస్ హయాంలోనే రాష్ట్రం అభివృద్ధి జరిగిం దని, కాంగ్రెస్ పార్టీ బల పరిచిన అభ్యర్థులకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలి పించాలని, గ్రామాలు అభి వృద్ధి చెందాలంటే కాంగ్రెస్ తోనే సాధ్యమని, టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే కటకం మృత్యుంజయం, డిసిసి జిల్లా అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్ లు అన్నారు. సోమవారం మండల కేంద్రంలో విలేక రుల సమావేశంలో మాట్లాడారు. డిసిసి జిల్లా అధ్యక్షులుగా సంగీతం శ్రీనివాస్ ఎన్నికైన తర్వాత మొట్టమొదటిసారి మండల కేంద్రానికి రావడం తో ఆయనను శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం సబండవర్గాలకు సంక్షేమ పథకాలు అందిస్తుందని, రుణమాఫీ ఉచిత బస్సు సన్న బియ్యం జీరో కరెంట్ బిల్ తదితర పథకాలతో అన్ని వర్గాల ప్రజలు లబ్ధి పొందుతున్నారని అన్నారు. ఈనెల 17న జరిగే గ్రామ పంచాయతీ ఎన్నికలలో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. బిఆర్ఎస్ హయాంలో మండలంలో ఏమీ అభివృద్ధి జరగలేదని, తెలంగాణలోనే మొట్ట మొదటి కేజీ టు పీజీ నిర్మించామని గొప్పలు చెప్పుకోవడం తప్ప, నిర్మాణం లో కోట్ల రూపాయలు దండుకున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు హమీద్, మాజీ సర్పంచ్ శ్రీధర్ పంతులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోటలింగం, నాయకులు నిమ్మల తిరుపతి గౌడ్ నుశ్రత్ ఎర్ర నర్సయ్య వెంకటి బాలయ్య మల్లయ్య తదితర నాయకులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యానికి నిబద్ధత చాటిన గల్ఫ్ కార్మికుడు కట్ట బాబు

**సూర్య, బోయినిపల్లి**

మండలం తడగొండ గ్రామానికి చెందిన కట్ట బాబు ఉపాధి నిమిత్తం కార్మికునిగా గల్ఫ్ దేశాల్లో జీవనం సాగిస్తున్నప్పటికీ ప్రజాస్వామ్యంపై తన విశ్వాసాన్ని చాటుకున్నారు. రెండో విడత పంచా యతీ ఎన్నికల్లో పాల్గొనేందుకు స్వంత ఖర్చులతో స్వదేశానికి వచ్చి ఓటు హక్కును వినియోగించుకు న్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు హక్కు ప్రతి పౌరుడికి ఉన్న బాధ్యత అని, గ్రామాభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ తప్పకుండా ఓటు వేయాలని పిలుపునిచ్చారు. ఆయన చర్య గ్రామ స్థులకు ప్రేరణగా నిలిచింది.

## గెలుపొందిన సర్పంచ్‌లను సన్మానించిన కేకే మహేందర్ రెడ్డి

**సూర్య, తంగళ్లపల్లి**

తంగళ్ళపల్లి మండలంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థు లు తంగళ్ళపల్లి మోర లక్ష్మీరాజం, మండేపల్లి గద గోని సాగర్, సారం పెల్లి గుగ్గిళ్ళ లావణ్య నరసయ్య, టెక్స్టైల్ పార్క్ గడ్డం రచన మధుకర్, ఇందిరా నగర్ చిట్యాల దేవేంద్ర వెంక న్న, తాడూర్ రెడ్డి మల్ల సంజీవ్, సర్పంచు లుగా గెలవగా వారిని మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేం దర్ రెడ్డి సన్మానించారు. ఈ సంద ర్భంగా కేకే మహేందర్ రెడ్డి మాట్లాడు తూ తంగళ్ళపల్లి మండల ప్రజలు కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనను ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పరిపాలనకు ప్రజలు అండగా నిలబడ్డారని, సిరిసిల్ల జిల్లా టిఆర్ఎస్ పార్టీకి కంచుకోట అని విర్రవీగారో ఆ కంచుకోట ను ఈరోజు కాంగ్రెస్ బద్దలు కొట్టిందని అన్నారు, తంగళ్ళపల్లి మండలంలో మేజర్ గ్రామపంచాయతీ లను కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలుచుకున్నారని, కొన్ని సర్పంచ్ స్థానాలు ఇద్దరు కాంగ్రెస్ అభ్యర్థులు ఉండడం వల్ల గెలవ లేకపోయిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జే ప్రవీణ్ కుమార్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నేరెళ్ల నర్సింగ్గం గౌడ్, సత్తు శ్రీనివాస్ రెడ్డి,మునిగల రాజు,బొడ్డు పరశురాములు పాల్గొన్నారు.